15/5/56

Reg H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. D.N.

నంపుటి 9 : సంచిక 130
వేదీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : మంగళవారం
15—5—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

100534 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

పంచమర్రిలో రాజేన్‌బాబు విశ్రాంతి

పంచమర్రి మే, 14

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ రెండు రోజులపాటు దేవంగి విశ్రాంతి నిమిత్తం యీ వేళ యిక్కడకు వచ్చిన సందర్భముగా పిపారియా రైలుస్టేషన్‌లో ఘనమైన స్వాగతం ఇవ్వబడింది. గవర్నర్ డా॥ పట్టాభి సీతారామయ్య, ముఖ్య మంత్రి శుక్లా తదితర ప్రముఖులాయిన నాహ్వానించారు. తర్వాత రాష్ట్రపతి స్టేషన్‌కు 33 మైళ్ళ దూరానగల పంచమర్రిలోని ప్రభుత్వ అతిథి భవనానికి చేరుకున్నారు.

సెలెక్ట్ కమిటీ నివేదిక వచ్చే పార్లమెంట్ సెషన్‌వరకు వాయిదా

ప్రత్యేక పి.సి.సి. ఏర్పాటు అంశాన్ని రామకృష్ణరావుగారే తయారుచేశారు

మళ్లీ వివాదం దేనికి?

డా॥ చెన్నారెడ్డిగారి స్పష్టీకరణ

హైద్రాబాద్, మే 14

తెలంగాణకు ప్రత్యేక పి.సి.సి. ఏర్పాటుకావాలన్న అంశంలో ఆంధ్ర, తెలంగాణ నాయకులమధ్య ఒడంబడికను హైద్రాబాద్ ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారే తయారుచేసిఉన్నప్పుడు యీతరుణంలో ఆవిషయమై కొందరువివాదాన్ని లేవదీయ దలుస్తున్నందుకు నేడు డా॥ ఎం. చెన్నారెడ్డి గారు తన నిరసనను తెలియజేశారు.

తెలంగాణకు ప్రత్యేక పి.సి.సి.ని ఏర్పాటుచేయాలన్న అంశంగలఒడంబడికను హైద్రాబాద్ ముఖ్యమంత్రి మూర్తులు రామకృష్ణారావుగారే తయారుచేశారు. కాంగ్రెస్ హైకమాండ్ ఈ ఒడంబడికను ఆమోదించిందికాబట్టి, ఇక దాంతోనైనా మైక ప్రకటనమాత్ర మేకాకగలదనిఉంది. ఇటువంటి సమయంలో శ్రీ కాళేశ్వరరావుగారో మరొకరో వివాదాన్ని లేవదీసి తెలంగాణప్రజల మనస్సుల్ని కష్టపెట్టడం సబబుకాదు" అని నేడు రాష్ట్రీయవ్యవసాయశాఖామంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిగారొక ప్రకటనలో స్పష్టం చేశారు.

తెలంగాణకు ప్రత్యేక పి.సి.సి. విషయం ఏమీ తేలలేదని ఢిల్లీనుండి వచ్చినతర్వాత హైద్రాబాద్ పి-సి-సి అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావుగారు కావించినప్రకటన నిరాధారమని "ఒక కాంగ్రెస్ ప్రముఖుడు" ఇటీవలకావించిన ప్రకటనను డా॥ చెన్నారెడ్డి నేడుఖండించారు.

ఆంధ్ర, తెలంగాణ నాయకులు చాలాకాలంక్రితమే కలిసి సమస్యలు చర్చించుకున్నప్పుడు తెలంగాణకు ప్రత్యేక పి-సి-సి- ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈచర్చల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు కూడా పాల్గొన్నారు. అన్నినిర్ణయాలు లాంఛనప్రాయ ప్రకటన జరుగవలసివున్న సమస్యపై యీనాడు మళ్ళీ వివాదాన్ని లేవదీయడాన్ని ఆయన గర్హించారు.

కార్యక్రమ సలహా సంఘాల సంయుక్త సమావేశం

ప్రధాన చర్చనీయాంశాలకై ముస్తాబు యేర్పాటు

న్యూఢిల్లీ మే 14

పంచవర్ష ప్రణాళిక వంటి ప్రధానమైన విషయాలను చర్చించేందుకు పద్ధతిని, కార్యక్రమ వివరాలను స్థిరీకరించడానికిగాను యిక మీదట ఉభయ సభల బిజినెస్ సలహాసంఘాల సంయుక్త సమావేశం జరగాలన్న సూచనను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ముందుకు గమనింప గలరని నేడు రాజ్యసభలో అధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు చెందిన కమిటీలలో చేరవలసిందిగా లోకసభ కావించిన నిఘోషకనుసరించి రాజ్యసభ అంగీకారం పొందేందుకు శ్రీ సిన్హా యీ కమిటీ విషయాలు నేడు రాజ్యసభలో ప్రతిపాదించారు.

శ్రీ అన్నపూర్ణయ్యగారు ప్రశ్నకు జవాబిస్తూ డా॥ రాధాకృష్ణన్ ద్వితీయ ప్రణాళికను కమిటీలలో కాక ఉభయసభలలోనూ విశదంగా చర్చించవచ్చునని కమిటీలలో సభ్యుడుగా ఉండదలిచిన సభ్యుడైనా అభ్యర్థనాన్ని కలిగి ఉండవచ్చునని ఒకటికన్న యెక్కువ కమిటీలలో ఉనదగోరినప్పుడే నామినేషన్ ప్రస్తావనవరాగలదని తెలిపారు.

'తెలివితక్కువ'వదం వాడుక

వ్యక్తిగతవిశేషణంకాకపోతే పార్లమెంటరీమర్యాదానుగుణమేనట!

న్యూఢిల్లీ, మే 14

'తెలివితక్కువ' అనేపదం ఎవరైనా వ్యక్తిగతసంబంధించిన విశేషణంగా వాడకపోతేచాలు, అది పార్లమెంటరీ సంప్రదాయానుకూలమైన పదమేనని నేడు లోకసభలో డిప్యూటీస్పీకర్ అభిప్రాయమిచ్చారు. ఎవరైన తెలివితక్కువ బడ్జెట్, తెలివితక్కువ ప్రసంగంఅని వాడవచ్చునట.

ఈవేళ తిరుకొచ్చిన్ బడ్జెటును లోకసభ చర్చించినప్పుడు కమ్యూనిస్టు సభ్యుడొకరు యీ బడ్జెటు తెలివితక్కువబడ్జెటుఅనీ, బడ్జెటుకన్నా ఆర్థికమంత్రిప్రసంగం మరింత తెలివితక్కువగాఉందనీ అన్నారు. అప్పుడు ముఖ్యకాంగ్రెస్ సభ్యుడు తేది తెలివితక్కువపదం వాడవచ్చునా అని అభ్యంతరం తెలిపారు.

దానిమీదట డిప్యూటీస్పీకర్ రైతుమిలింగ్‌యిస్తూ అయినా అటువంటి పదాలు వాడవలదని తాను సభ్యులను కోరగలనన్నారు.

ఇందువల్ల ఎన్నికలు ఒక నెలరోజులు ఆపేయ్ కావచ్చునని ప్రధాని నెహ్రూ ప్రకటన

తెలియని కాంతిరేఖలు

పాట్నావద్ద కనిపించిన తేజరిపుంజం

పాట్నా, మే 14

బంగారు పసిమిఛాయగల కాంతితో సిగరెట్‌రూపంలోఉన్న ఒకలోక చుక్కవంటి కాంతిపుంజం ఒకటిన్న రాత్రి యిక్కడ అమితవేగంతో ఆకాశప్రయాణం చేస్తుండడాన్ని ప్రజలంతా చూచారు.

ఈకాంతిపుంజం మూడుమీటరుపొడవుగల ఎత్తున 4 అడుగుల పొడవుగా కనిపించింది. నగరంఉత్తరభాగంలో ఈ కాంతిపుంజానికి సంబంధించిన ఒకటి న్నరఅడుగు పొడవుగల కాంతిరేఖ భూమిపై వ్రాలింది. అదిపడుగువలె పడలేదు. 90 సెకన్లతరువాత ఆకాంతిరేఖ అదృశ్యమైంది.

(యు పి-ఐ)

ఈ సెషన్‌లోగానే స్థూలంగా ఎన్నికల కార్యక్రమం ప్రకటన

న్యూఢిల్లీ, మే 14

రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లుపై సెలెక్టు కమిటీ సమర్పించవలసి ఉన్న నివేదిక గడువును లోకసభ యీ మాసపు సమావేశం ప్రారంభించే దినంవరకు పొడిగించడానికి నేడు లోకసభ ఆమోదించింది.

అసలు సంయుక్త సెలెక్టు కమిటీ నివేదిక నేడే లోకసభలో ప్రతిపాదింప బడవలసి ఉంది.

ఈ సందర్భంలో ప్రధానిగారు లోకసభలో ప్రసంగిస్తూ వచ్చేయేడు మొదటి భాగంలోనే జనరల్ ఎన్నికలు జరుపాలని ప్రభుత్వం తలపోస్తున్నదనీ కాని ఆ ఎన్నికల షెడ్యూలు బహుశా ఒక నెలరోజులపాటు వాయిదాకు గురి కావచ్చుననీ అన్నారు. అనుకున్న ప్రకారం యెన్నికలు జరుగాలన్న దృష్టితోనే సంయుక్త సెలెక్టు కమిటీ రాష్ట్రాల బిల్లును పరిశీలించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశం ముగిసే లోగానే హోం మంత్రి వచ్చే జనరల్ ఎన్నికలకు సంబంధించిన స్థూలమైన కార్యక్రమ వివరాలను, రేడియోను తెల్లడించగలరని నేడు ప్రధానిగారు తెలిపారు.

ఈ వేళ హోం మంత్రిత్వశాఖకు చెందిన ఉప మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ సెలెక్టు కమిటీ నివేదిక వచ్చే పార్లమెంటు సమావేశ ప్రారంభ దినానికి ప్రతిపాదించేట్లుగా లోకసభలో గడువు పొంగుపడలక అనుమతిని ప్రతిపాదించారు.

వెంటనే శ్రీ హెచ్. వి. కామత్ బిల్లునుగురించి యేదైనా కార్యక్రమ ప్రణాళికను ప్రభుత్వం ముందుంచుకున్నదా, యా గడువైనా స్థిరంగా వుండగలదా, బిహార్ - బెంగాల్ సమస్య యీ బిల్లులోనే చేరుస్తారా లేక వేరే బిల్లు ప్రవేశపెడతారా, ప్రధాని నెహ్రూ విదేశాలకు వెళ్ళుతున్నందున ఆయన విచ్చేసేదాకా బిల్లును పడవేసి ఉంచుతారా లేక చర్చించుతారా అని ప్రశ్న పరంపర వదిలారు.

డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ నివేదిక ఏ రోజుకి అందజేయడం జరుగుతుందో మంత్రివర్గంచెప్పాలదనీ ఆ విషయం చెప్పవలసింది సెలెక్టు కమిటీ అధ్యక్షుడనీఅన్నారు.

ప్రధాని నెహ్రూ జోక్యం కల్పించుకొని సెలెక్టుకమిటీఅధ్యక్షుడు బిల్లు పరిశీలన పూర్తిచేసి నివేదికను జూన్ ఆఖరుకు తయారు చేయగలుగుతామని తనతో చెప్పారనీ ఇతర జనరల్ ఎన్నికల కార్యక్రమాల విషయంలో పార్లమెంటు ప్రస్తుతసెషన్లో ముగిసేలోగానే స్థూలమైనవివరాలను హోంమంత్రి తెల్లడిస్తారనీ తెలిపారు.

లోకసభలోని కమ్యూనిస్టుగ్రూపు ఉపనాయకుడు ప్రొ॥ హీరేన్ ముఖర్జీ మాట్లాడుతూ ఎన్నికలు వాయిదా పడుతాయో పడవో కచ్చితంగా చెప్పవలసిందనీ అనుమతి పరిస్థితి మిటో వివరించవలసిందనీ కోరారు.

ఇందుకు ప్రధానినెహ్రూ జవాబిస్తూ యింతకుముందు తాను జనరల్ ఎన్నికల్ని గురించి తెలిపినప్పుడు వచ్చే ఎన్నికల్ని మాత్రం వాయిదా వేయరాదనే భావించి చెప్పానని యిప్పుడైనా ఎన్నికలకు ఇతమిత్థమైన కార్యక్రమం తయారు చేయబడలేదనీ ఎన్నికల కమీషన్‌తో సంప్రదించి జనరల్ ఎన్నికల్ని వచ్చేయేడాది మొదటిభాగములోనే నిర్వహించడానికి షెడ్యూలు తయారు చేయదలుస్తున్నామనీ అన్నారు. బహుశా ఎన్నికల తేదీలు ఇదివరకు అనుకున్న తేదీలకన్న ఒక నెలరోజులపాటు వాయిదా పడవచ్చునేమోగాని రాజ్యాంగంలో పేర్కొనబడిన గడువుమాత్రం దాటిపోదు అని నెహ్రూ స్పష్టపరిచారు. ఈ దృష్టితోనే సెలెక్టు కమిటీ తమపని పూర్తి చేయాలని ఆయన అన్నారు.

శ్రీ ఎన్. సి. ఛటర్జీ బిల్లుపై చర్చ సమయంలో ప్రధానినెహ్రూ కూడా హాజరు ఉంటే బాగుండదని సూచించారు.

రాజ్యాంగం 9 వ సవరణ బిల్లుపై సంయుక్త సెలెక్టు కమిటీ నివేదికకూడా వచ్చే పార్లమెంటు సెషన్ ప్రారంభ దినానికి వాయిదా వేస్తూ నేడు లోకసభ ఆమోదించింది.

(యు-పి-ఐ)

పాక్ చతుర్థ ప్రణాళిక

11 వేల మిలియన్ రూపాయల ఖర్చు

అంచనా

1956-1960 [illegible] పాకిస్థాన్ [illegible] ప్రణాళికలో 11 [illegible] రూపాయల ఖర్చు [illegible]. అందులో [illegible] రూపాయలవరకూ వివిధ రంగాలపై ఖర్చు చేయబడుతుంది.

ఈ ప్రణాళిక ప్రకారం [illegible] దయం 25 శాతం పెంచాలని తలపెట్టబడింది. నిరుద్యోగిత కూడా తొలగించడానికి యీ ప్రణాళికలో అవకాశ కల్పించబడ్డాయి.

పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ మూడు ఛాంబర్లలో జరుగు అప్పుడు ఓటర్లకు సంబంధించి చర్చించబడుతుందనీ పాక్ ప్రధాని [illegible] పశ్చిమ పాకిస్థాన్‌లోని ఇటీవలి [illegible] కీయాలు కేంద్రానికి [illegible] కావన్నాడు. పశ్చిమపాకిస్థాన్‌కు [illegible] తిని చక్కబరుచేది పశ్చిమపాకిస్థాన్ శాసనసభ కావున, అది సమావేశమయ్యేవరకూ మాట్లాడకపోవడమే మెరుగని అతడభిప్రాయపడ్డాడు. అసెంబ్లీ విశ్వాసాన్ని పశ్చిమ పాకిస్థాన్ మంత్రివర్గం కోల్పోతే కేంద్రం ఏమైనా చర్యతీసుకోగలదనికూడా అతడన్నాడు.

(యు- పి- ఐ.)

ప్రగతికి పునాదిరాళ్లు

శాసనసభ్యులేనని శ్రీ అయ్యంగార్ స్పష్టీకరణ

పాట్నా, మే 14

లోకసభ స్పీకర్, శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇక్కడిమాట్లాడుతూ, శాసనసభ్యుల ప్రథమకర్తవ్యం ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ సక్రమంగాజరిగేటట్లు చూడడమేనని అన్నారు. బిహార్ శాసనసభ్యులచేత నిర్వహింపబడిన పార్లమెంటరీ సెమినార్‌లో శ్రీ అయ్యంగార్ మాట్లాడుతూ, శాసనసభ్యులు ప్రజాసేవకు ప్రత్యక్షప్రతినిధులు కాబట్టి వారే మంత్రులకు శాసనసభల ద్వారా ప్రాతినిధ్యం వహించాల్సిఉంటుంది. మంత్రివర్గం, ప్రభుత్వ కార్యాలయాలు శాసనసభలకు జవాబుదారీ ఇవ్వవలసిఉంటుంది. లేకున్న ప్రజాస్వామ్యం ఒకజూటాకంగా మారుతుంది. ఒకవ్యక్తి శాసనసభ్యుడు గాను మరియు అధికారిగానువస్తే అతను నియంత్రగామారేసూచనలు అధికంగా ఉంటవి, అమెరికాప్రభుత్వ విధానంలో తనకు విశ్వాసమున్నసంగతి వ్యక్తపరుస్తూ, మనకు అధ్యక్షవంగల ప్రభుత్వవిధానాన్ని మనంస్వీకరించిన మంచిదని శ్రీ అయ్యంగార్ ఉద్ఘాటించారు.

కార్యక్రమ సలహా సంఘాల సంయుక్త సమావేశం

ప్రధాన చర్చనీయాంశాలకై ముస్తాబు యేర్పాటు

న్యూఢిల్లీ మే 14

పంచవర్ష ప్రణాళిక వంటి ప్రధానమైన విషయాలను చర్చించేందుకు పద్ధతిని, కార్యక్రమ వివరాలను స్థిరీకరించడానికిగాను యిక మీదట ఉభయ సభల బిజినెస్ సలహాసంఘాల సంయుక్త సమావేశం జరగాలన్న సూచనను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ముందుకు గమనింప గలరని నేడు రాజ్యసభలో అధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు చెందిన కమిటీలలో చేరవలసిందిగా లోకసభ కావించిన నిఘోషకనుసరించి రాజ్యసభ అంగీకారం పొందేందుకు శ్రీ సిన్హా యీ కమిటీ విషయాలు నేడు రాజ్యసభలో ప్రతిపాదించారు.

శ్రీ అన్నపూర్ణయ్యగారు ప్రశ్నకు జవాబిస్తూ డా॥ రాధాకృష్ణన్ ద్వితీయ ప్రణాళికను కమిటీలలో కాక ఉభయసభలలోనూ విశదంగా చర్చించవచ్చునని కమిటీలలో సభ్యుడుగా ఉండదలిచిన సభ్యుడైనా అభ్యర్థనాన్ని కలిగి ఉండవచ్చునని ఒకటికన్న యెక్కువ కమిటీలలో ఉనదగోరినప్పుడే నామినేషన్ ప్రస్తావనవరాగలదనీ తెలిపారు.

తిరుకొచ్చిన్ బడ్జెటుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 14

నేడు లోకసభలో తిరువాన్కూర్ కొచ్చిన్ రాష్ట్రం బడ్జెట్, అందుకు సంబంధించిన అప్రోప్రియేషన్స్ బిల్లు ఆమోదింప బడ్డాయి.

లోకసభలో తిరుకొచ్చిన్ వ్యవహారాలపై జరిగిన చర్చకు జవాబిస్తూ కేంద్రార్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ తిరుకొచ్చిన్‌కు మోక్షం లభించాలంటే అక్కడి ప్రజలకు యితర ప్రాంతాలలో నివాస సౌకర్యాలు ఏర్పరిస్తే చాలదనీ అక్కడ కుటీర, చిన్నరకం పరిశ్రమలను అభివృద్ధికి తేవడమే మార్గమనీఅన్నారు.

తిరుకొచ్చిన్ రాష్ట్రాన్నికూడా దేశంలో ఒకప్రత్యేక సమస్య ఉన్న ప్రాంతాల జాబితాలో చేర్చగలనని శ్రీ దేశముఖ్ హామీ ఇచ్చారు. పశ్చిమబెంగాల్, బిహార్ లోనికొన్ని ప్రాంతాల నాయన ఉదాహరణగా ఉట్టంకించారు. ఇక్కడ జనాభా సాంద్రత హెచ్చు.

ద్వితీయ ప్రణాళికలో తిరుకొచ్చిన్‌కు న్యాయం జరుగలేదని వాదించిన సభ్యుల కాయన జవాబిస్తూ యీ విషయంలో దురభిప్రాయాలను మానుకోవాలని న్యాయం జరుగలేదనుకోడంకన్న అధికన్యాయం జరిగినట్లు గుర్తించి కృతజ్ఞతలు చూపవలసి ఉన్నదనీ అన్నారు.

దక్షిణాదిలో హిందీ ప్రాతికూల్యం

రాజకీయ ప్రాధాన్యంతల ఉద్యమమట

ఇందోర్, మే 14

గతరాత్రిలో యిక్కడ సమావేశమైన హిందీ సాహిత్య సమ్మేళనం మూడవ సమావేశంలో హిందీపై పెరుగుతున్నందు రోషన్ అంశాలకు బదులు దేవనాగరి అంశాలకే వాడాలని సూచిస్తూ తీర్మానం కావించబడింది.

అనేక హిందీ సమితుల కృషులను ప్రచురించడానికికూడా హిందీ సాహిత్య సమ్మేళనం తన రెండుదినాల చర్చల్లో నిశ్చయించింది. అక్టోబరు 2 నుండి యీ ప్రచురణా కార్యక్రమం చేపట్ట బడుతుంది. ఇందోర్ రేడియో స్టేషన్ కార్యక్రమాలలో ప్రాంతీయ సౌరస్వతాలకుకూడా చోటివ్వాలనీ, కార్యక్రమ సలహాసంఘంలో సమ్మేళన ప్రతినిధిని ఒకరిని చేర్చుకోవాలనీ తీర్మానించబడింది.

కోర్టు పనులన్నీ హిందీలోనే జరుగాలనీ హైకోర్టు పని హిందీలో జరుగడం హిందీ ప్రాచుర్యానికి తోడ్పడగలదనీ కూడా తీర్మానించబడింది.

జాతీయాత్మ సౌరస్వతాన్ని హిందీలోనికి, హిందీ సౌరస్వతాన్ని జాతీయాత్మ భాషలలోకి అనువాదంచేయాలని సమ్మేళనకు అధ్యక్షత వహించిన శ్రీ హరిభావు ఉపాధ్యాయ సూచించారు.

సమ్మేళన కార్యదర్శి ప్రొ॥ గురుప్రసాద్ టాండన్ నివేదికను సమర్పిస్తూ దక్షిణ భారతంలో హిందీకి ప్రాతికూల్యం ఉందంటే అది రాజకీయజ్ఞులు పుట్టించినదేనని జాతీయాత్మ హిందీ వ్యతిరేకోద్యమానికి భాషా స్వరూపంకన్న రాజకీయ స్వరూపమెక్కువకలదనీ తెలిపారు.

జునాగఢ్, కాశ్మీర్‌లు పాకిస్థాన్‌లోనివట!

కొన్నేండ్లుగా పాక్ ప్రభుత్వం ప్రకటిస్తున్న భౌగోళిక పటాల్లోని విచిత్రాలు

న్యూఢిల్లీ, మే 14

కొన్నిసంవత్సరాలనుండీ పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటిస్తూ వచ్చిన భౌగోళికపటాల్లో ఒక్కజునాగఢ్ మాత్రమే కాకుండా జమ్మూ - కాశ్మీర్‌లు కూడా పాకిస్థాన్ భాగాలేననీ, హైద్రాబాద్ స్వతంత్ర సంస్థానం అనీ వ్యక్తమౌతున్నది.

నేడీ విచిత్ర విషయాన్ని లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రశ్నోత్తరాల సమయంలో తెల్లడించారు.

భౌగోళిక చిత్ర పటాలలో గలయీఅసత్య విషయాలను పాకిస్థాన్ దృష్టికి తెస్తూ భారతప్రభుత్వం కొంత పత్రవ్యవహారం నడిపిందని కూడా ఆయన తెలిపారు.

మరి పాకిస్థాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎదుర్కోడానికి భారత రాయబార కార్యాలయాలకు తగిన అందుబాట్లు కావించబడ్డాయాఅన్న ప్రశ్నకు ప్రధానిపార్లమెంటరీ కార్యదర్శి సాదతలీఖాన్ పాకిస్థాన్ ప్రకటిస్తున్న మ్యాపులవల్ల విదేశాలలో కష్టపడ్డభిప్రాయాలు కలుగకుండా ఉండేందుకు అన్ని పాఠశాలలు, గ్రంథాలయాలు, విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ మ్యాపులను ఉంచడానికాను రాయబార కార్యాలయాలకు పటాలు అందజేయ బడ్డాయని అన్నారు.

జునాగఢ్ జమ్మూ కాశ్మీర్‌లు పాకిస్థాన్ పాంతాలుగా పేర్కొంటూ పాకిస్థాన్ ప్రభుత్వం ఒక కరపత్రాన్ని కూడా భారత ప్రభుత్వానికి పంపినదట కదా, ఏ మి చర్యతీసుకోబడుతున్నదిఅని ఒకసభ్యుడు ప్రశ్నించాడు. దానికి నెహ్రూజవాబిస్తూ మ్యాపులవిషయంలో భారత ప్రభుత్వం అభ్యంతరం తెలిపిందనీ అకాప్రతి కరపత్రం విషయములో లభ్యంతరం తెలుపుతూ మార్చేవాలంటే అల్లకల్లోలంకాక మరేమీ ఫలితమనీ అన్నారు.

కొన్ని విదేశాలలోకూడా ఇటువంటి తప్పుడు చిత్రపటాలే ప్రకటింపబడ్డాయటకదా అని వేయబడిన ఒకప్రశ్నకాయన జవాబిస్తూ విదేశాలలోని కొన్ని వ్యాపారసంస్థలు అలా చేశాయనీ వెంటనే ప్రభుత్వం అభ్యంతరం తెలిపిందనీ అన్నారు. సింగపూర్‌లోని ఒక భారతీయ పత్రిక డెయిలీమెయిల్‌కూడా జూనాగఢ్ పాకిస్థాన్ భాగంగా చూపబడిన చిత్రపటాన్ని ప్రకటించిందట. అప్పుడు భారతప్రతినిధి పత్రికా సంపాదకునికి అసలు విషయం తెలియబరచగా ఆ మరునాటి పత్రికలో సవరింపబడింది. డెయిలీ మెయిల్ ప్రకటించిన మ్యాపును సింగపూరులోని పాకిస్థాన్ ట్రేడ్ కమీషనర్ కార్యాలయంవారుసప్లయి చేశారట.

నేడీ విషయాన్నికూడా ప్రధాని నెహ్రూ లోకసభలో తెల్లడించారు.

(యు. పి. ఐ.)

పద్మశాలీలకు ప్రభుత్వ ఋణం లభ్యం

హైద్రాబాద్, మే 14

హైద్రాబాదు ప్రభుత్వం 4500 పద్మశాలీలకు ఋణాన్ని భాగాలరూపంలో యిచ్చి సహకార సంఘములో సభ్యులుగా చేర్చుకుంటుంది. ఈ విధంగా యీ పద్ధతి క్రమేణ విస్తరించుకుంటూ అధిక సభ్యులను చేర్చుకుంటుంది. ప్రస్తుతం యెనిమిది వ్యక్తులు ముగ్గురుపై పనిచేస్తున్నారో వారి సంఖ్యను తెలిసికొనుటకు యీ పద్ధతి ప్రవేశ పెట్టబడింది.

ఉభయ ప్రధానుల కాశ్మీర్ చర్చలు

ఇప్పట్లో అవకాశమేమీకనిపించ లేదని లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, మే 14

కాశ్మీర్ సమస్యనుగూర్చి చర్చించడానికి భారత ప్రధాని నెహ్రూ పాకిస్థాన్ ప్రధాని మహమ్మదలీలు అద్యతన భావిలో సమావేశమయ్యే అవకాశాలు ఏమీలేవని నేడు లోకసభలో ఒక ప్రశ్నకు డిప్యూటీ విదేశాంగమంత్రిఅనిల్ కుమార్ చందా జవాబిచ్చారు.

శ్రీగిద్వానీప్రశ్న కాయన సమాధానమిస్తూ అటువంటి అవసరమే వర్షడితే భారతప్రధాని పాక్ ప్రధానిని కలియడాన్ని కెవ్వడూ సంకిద్ధంగానే ఉన్నారన్నారు.

మరొకప్రశ్న కాయనజవాబిస్తూ 1949 జనవరి 1 నుండి 1955 డిశంబరు 31వరకూ యుద్ధవిరమణ రేఖను పాకిస్థాన్ 807 సార్లు ఉల్లంఘించినట్లు ఇండియా ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఫిర్యాదుచేసినదని తెలిపారు. ఇందులో 242 సంఘటనలు విచారింపబడ్డాయి, 46 సంఘటనలలో పాకిస్థాన్ యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించి నేరం చేసినట్లు నిర్ధారింపబడిందనికూడా ఆయన స్పష్టపరిచారు.

అలాగే ఇండియాకూడా 615 సార్లు యుద్ధవిరమణ రేఖను ఉల్లంఘించినట్లు పాకిస్థాన్‌కూడా ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఫిర్యాదు కావించిందట. ఇందులో 173 కేసులు విచారింపబడి 36 సంఘటనలలో ఇండియాదే దోషమని నిర్ణయించారనికూడా ఆయన తెలియజేశారు.

శ్రీ చాందా మరొకప్రశ్నకు జవాబిస్తూ దాద్రా, నాగర్ హవేలీలు విముక్తి విషయాన్ని ఐక్యరాజ్యసమితికి నివేదించాలని పోర్చుగల్ భావిస్తున్నట్లు ఇండియాకు తెలియవచ్చిందనీ యీ వార్త నిజమో కాదో స్పష్టపడలేదనీ అన్నారు.

గోధ్రాలో మతకల్లోలాలు

15 మందికి గాయాలు

అహ్మదాబాద్, మే 14

గత సాయంత్రం గోధ్రాలో జరిగిన మతకల్లోలాలలో 15 మంది గాయాలు తగిలినట్లు రాళ్ళు, ఇటుకలు, బాంబులు, కత్తులు యీ కొట్లాటలో విచ్చలవిడిగా ఉపయోగింపబడినట్లు యిక్కడికి అందిన వార్తను బట్టి తేలింది.

అసలు సింధీ కాందిశీకులకు, ముస్లిములకు మధ్య జరిగిన యీ కొట్లాట వల్ల స్థానికంగాదుకాణాలన్నీ బందు చేయబడ్డాయి.

గోధ్రా అంతటా 144 సెక్షన్ అమలు జరపబడింది. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. 15 కోపాల పాటు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి.

స్త్రీని 'దేవి' అని ఎందుకంటున్నారు?

పురుషుడు 'దేవుడు' కావాలనుకొంటున్నందువల్లనా

న్యూఢిల్లీ, మే 14

హిందూవారసత్వంబిల్లుపై లోకసభ కావించిన సవరణలను నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టినప్పుడు జరిగిన చర్చలో అయాసభ్యులు తెలుపదలిచిన భావాలుకొన్ని-

'కుమారుడు'అంటే నిర్వచనంఇచ్చినప్పుడు 'తండ్రి' అంటేకూడ నిర్వచనం ఎందుకివ్వరాదు?- హెచ్.వి. పాటస్కర్.

ఎవరైన ఎప్పుడు పెద్దవారవుతారు తల్లిదండ్రి విడివడ్డారా?- పి. నారాయణనాయర్.

స్త్రీని దేవిఅని ఎందుకంటున్నారు? పురుషుడు 'దేవుడు' కావాలనుకొంటున్నాడు కాబోలు- డా॥ సీతా పరమానంద్.

శ్రీ పాటస్కర్‌ను యీబిల్లుపై మాట్లాడుతూ శ్రీ అనవద్దు- జస్వంత్‌రాయ్ కక్కర్.

పత్తర్‌గట్టిలోని ప్రముఖ స్టేషనరీ వ్యాపారస్తుడు

ఫిదాఅలీ మహమ్మదలీ శనివారంనాటి రాత్రి చనిపోయారు. గత కొన్నాళ్ళుగా వ్యాధిపీడితుడైన ఆయనకు మహమ్మద్ భాయ్, ఫజల్ భాయ్ అను ఇరువురు కుమారులు కలరు.

పారిశ్రామిక కార్మిక సంబంధాలు

న్యూఢిల్లీ, మే 14

1956 ఫిబ్రవరిలో పారిశ్రామిక కార్మిక సంబంధాలు కొంతవరకు బాగుపడ్డట్టు ఇండియా ప్రభుత్వ కార్మిక సమాచార కార్యాలయం వారు సేకరించిన కార్మిక వివరాలవల్ల తెలుస్తున్నది. ఫిబ్రవరిలో కొన్నిచోట్ల [illegible] వివాదాల సంఖ్య [illegible] అంతకు పూర్వపు నెలలో [illegible] వచ్చాయి. అనవసరంగా [illegible] కార్మికులు [illegible] పాల్గొనగా, ఫిబ్రవరిలో [illegible] 289 మంది మాత్రమే తగ్గారు.

[illegible] వివాదాలవల్ల సంభవించిన నష్టం, అంతకుపూర్వపు సంవత్సరంలో ఇదేనెలలో కంటే నూటికి 5(2.5 వంతులు 1955 లో నగటు నెలవారీ కాలనష్టంకంటే నూటికి 93.8 వంతులు అధికం. రాష్ట్రాలలో 7 పశ్చిమ బెంగాలులో 4, [illegible]లో 2, బొంబాయి, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో చెరో ఒకటి లాకౌట్లు జరిగాయి. ఆంధ్ర, అస్సాం, బీహార్, బొంబాయి, మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాలులలో [illegible] నెలలో కంటే అధికంగా జరిగింది. ఇతర రాష్ట్రాలలో కిందటినెలలోకంటే కాలనష్టం తక్కువ.

1956 ఫిబ్రవరిలో 16 రాష్ట్రాల కార్మికశాఖలకు మొత్తం 4,060 అర్జీలు అందాయనీ, ఇందులో [illegible] నేరములను దర్యాప్తు చేయడం [illegible] పరిష్కరించడం జరిగిందనీ, [illegible]స్తున్నది.

[illegible] విద్యార్థిసైనిక దళ సాంఘిక సేవా శిబిరం

మద్రాసు, మే 14

25 నుంచి మే 5 వరకూ [illegible] జిల్లాలో రాజానగర్ వద్ద 2 వారాలపాటు జరిగిన జాతీయ విద్యార్థి సైనిక దళ సాంఘిక సేవా శిబిరంలో పాల్గొన్న 900మంది కాడెట్లు, ఆఫీసర్లు, మొదలైన వారంతా ప్రత్యేక రైలులో మద్రాసుకు తిరిగి వచ్చారు.

వ్యవసాయ మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం శిబిర పరిసమాప్తి ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ, కాడెట్లు సాంఘిక సేవా కార్యక్రమాలలో సాయుధ సైన్యాలను మించి కృషి చేయాలనీ, విద్యార్థి సైనిక దళాల సాంఘిక సేవా కార్యక్రమాలకోసం ఈ విధంగా డబ్బు ఖర్చుపెట్టేబదులు, అడబ్బులో కూలీలకు వేతనాలు ఇచ్చి పనిచేయించుకోవడం మంచిదనే విమర్శలో ఔచిత్యం లేదని అన్నారు. స్థానిక ప్రజలకు క్రమశిక్షణ కాయకష్ట గౌరవం, నమ్మకమైన జీవితం అలవడచేయడానికి ఈ కార్యక్రమాలు ఎంతైనా ఉపయోగిస్తాయి అన్నారు.



దుర్ముఖి నం॥ వైశాఖ శు॥ షష్ఠి
రా. 2-0 పున ఉ. 3-41
సు. వ. 4-7 మొ; 5-35 వరకు.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 మే 15

మంగళవారము

రైతులకు సాంఘిక న్యాయము

నేటి మన ఆర్థిక సామాజిక వ్యవస్థలో రైతుకు సరియైన న్యాయము జరుగుట దేశ శ్రేయస్సుదృష్ట్యా మిక్కిలి అవసరమని కొన్ని వారాల క్రింద సంపాదకీయముగా వివరించియున్నాము. మన దేశమున వివిధ వృత్తులను అవలంబించువారు ఉన్నారు. ప్రభుత్వోద్యోగులు వేలకు వేలు వేతనాలు దీసికొనుచున్నారు. న్యాయవాదులు, వైద్యులు అపరిమితమైన డబ్బును సంపాదించుచున్నారు. వర్తకులు లక్షలు సంపాదించుచున్నారు. కాని వ్యవసాయము ద్వారా వచ్చు ఆదాయమునకు మాత్రం ప్రభుత్వముఒక పరిమితిని నిర్ణయించుట నిజముగా రైతు యెడల విచక్షణ జూపినట్లగుచున్నది. ఇంతకన్న యెక్కువ ఆదాయమువచ్చు భూమి ఒక రైతు కుటుంబము కలిగియుండుటకు వీలులేదని నిర్ణయించుట సాంఘిక న్యాయము కాజాలదు.

ఇతర వృత్తులవారికి యెటువంటి అవకాశాలు కలవో రైతుకుకూడ అట్టిఅవకాశాలు, అట్టి సదుపాయాలు ఉండుట అవసరము. మన దేశమున అన్నిటికన్న ప్రధానమైనవృత్తి వ్యవసాయము, దేశమునకు వెన్నెముకయైన రైతు మీద ఇతర వృత్తులవారిమీద లేనట్టి నిర్బంధాలు విధించుట ధర్మము కాజాలదు. ఈ సత్యమును మన దేశములో కొందరు పెద్దలు గుర్తించినట్లు నిదర్శనాలు కనపడుచున్నవి. మన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెటూళ్ళలోని రైతుల యిబ్బందులను సానుభూతితో పరిశీలించవలసిన అవసరము కలదు.

ఈ నెల 12వ తేదీనాడు బెంగుళూరులో వ్యవసాయ సమస్యలనుగూర్చిన ఒకగోష్ఠికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యగారు అధ్యక్షత వహించుచు చేసిన ప్రసంగము యథార్థపరిస్థితిని చక్కగా వెల్లడి చేయుచున్నది. ఇంతకు పూర్వము మేము మా సంపాదకీయాలద్వారా తెలిపిన సంగతులను శ్రీ హనుమంతయ్యగారు కూడ ఉద్ఘాటించి యున్నారు. చూడండి! తమ ప్రసంగమున శ్రీ హనుమంతయ్యగారు "..... సామ్యవాదమును మరియు సాంఘిక న్యాయమునకు పూచీ నిచ్చుచున్న మన రాజ్యాంగములోని ప్రాథమిక స్వత్వములను మన దేశమున సక్రమముగా అమలుచేయవలెననినచో దేశములో ఉత్పత్తియగుచున్న సంపదను వ్యవసాయము మరియు పరిశ్రమలకు సమానముగా పంపకము చేయవలసి యున్నది.... ఒక వ్యక్తికి ఉండవలసినభూమి యొక్క గరిష్ఠ పరిమితిని నిర్ణయించుటవలన వ్యవసాయము వృత్తిగా గల వారి యొక్క ఆదాయము పరిమితముచేయుట జరుగుచున్నది..... మన దేశమున వ్యవసాయము ప్రధాన వృత్తి- అందుచేత యీ వృత్తినిగూర్చి మనము యెక్కువ శ్రద్ధను వహించవలెను..... వ్యవసాయము వలన వచ్చు ఆదాయమును మనము పరిమితము గావించినాము; కాని ఇతర వృత్తుల మీద ఆదాయము అపరిమితముగా నుండవచ్చును. ఇతరులెవరికి నివర్తించని పద్ధతి రైతుకుమాత్రమే వర్తించుచున్నది. ఈ విధముగా వ్యవసాయ ఆదాయములను పరిమితము గావించుటవలన వ్యవసాయ వృత్తి కలవారు సుఖజీవనము గడపజాలరు; వారు తమ పిల్లలకు యితరులవలె ఉన్నత విద్యాబోధన సౌకర్యాలు కలిగించలేరు..... పట్టణాలలోనిప్రజలకు ఉన్నటువంటి నడుపాయాలు, సౌకర్యాలు, అవకాశాలు పల్లెటూళ్ళలోని ప్రజలకు లభించజాలవు" అని తెలిపియున్నారు. శ్రీ హనుమంతయ్యగారు వెల్లడించిన భావాలలో యీనాడు వ్యవసాయము వృత్తిగా కలిగిన వారి యొక్క దుస్థితి చక్కగా వెల్లడియగుచున్నది.

రైతుయొక్క సమస్యలను మిక్కిలి సానుభూతితో పరిశీలించవలసిన అవసరము కలదు. రైతు చెడిపోయినచో దేశమునకు మేలు కలుగజాలదు. దేశముయొక్క అభివృద్ధి రైతుయొక్క అభ్యుదయముపైన ఆధారపడి యున్నది. కావున ఇతర వృత్తుల వారికి లభించుచున్న అవకాశాలు పడుపాయాలు, రైతుకు లభించినప్పుడే రైతుకు అభ్యుదయముకలుగగలదు. ఈ ముఖ్యమైనసమస్యను మన రాజకీయనాయకులు, పరిపాలకులు దేశముయొక్క క్షేమము కొరకు సానుభూతితో, వాస్తవిక దృక్పథముతో పరిశీలించవలసిన అవసరము కలదని మరొక్కమారు మేము ఉద్ఘాటించుచున్నాము. రైతుకు సాంఘిక న్యాయము కలిగినప్పుడు భారతదేశ ప్రజలందరికిని సాంఘిక న్యాయము లభించగలదని మనము గుర్తించవలసి యున్నది.

ఆర్థిక మంత్రి వినాయకరావు విద్యాలంకార్ గత శనివారంనాడు కడులా సర్కస్‌ను చూడడానికి వచ్చిన సందర్భంలో పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ భేంబంద్‌సహాని ఆయనను ఆహ్వానించడం యీ ఫొటోలో చూడవచ్చును.

శ్రీ వినాయకరావు ప్రశంస

ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ శనివారంనాడు కడులా సర్కస్‌ను సందర్శించి అక్కడి పనుల్ని చాల ఎక్కువగా ప్రశంసించారు.

'నేనుచాలా సర్కస్‌లు చూశాను. కడులా సర్కస్‌వలె ఏదీ ఆకర్షించలేదు. ప్రో॥ దామోదరన్‌ను దీనికి అభినందిస్తున్నాను.' అని శ్రీ వినాయకరావు అన్నారు.

ప్రమాదంలో ఫైర్‌మెన్ మరణం

జబల్‌పూర్, మే 14

నిన్న సత్నాకు దగ్గరగా ఒక గూడ్సు ఇంజన్ స్టీం బాయిలర్ ప్లేటు ఒకటి ప్రేలగా ఒక ఫైర్‌మెన్ చనిపోవడం డ్రైవరు క్లీనరు తీవ్రముగా గాయపడటంజరిగింది. గాయపడిన వారినిరైల్వే ఆసుపత్రిలోచేర్చుకొన్నారు. వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

భారతీయ సాంస్కృతిక ప్రతినిధివర్గం

ఫ్నోమ్‌పెన్, మే 14

ఆగ్నేయ ఆసియాలో పర్యటిస్తున్న భారతీయ సాంస్కృతికప్రతినిధివర్గం కాంబోడియాలో నాలుగురోజులు మకాముచేసి యిక్కడనుంచి హోసాయ్‌కి బయలుదేరివెళ్ళింది. కాంబోడియా విద్యామంత్రి, అంతర్జాతీయ కమిషనుఅధ్యక్షుడు భారతప్రభుత్వ ప్రతినిధిమొదలైనవారు వీడ్కోలు యిచ్చారు.

ఇక్కడ ప్రతినిధివర్గం జరిపిన ప్రదర్శనం అయిన తర్వాత శ్రీ పృథ్వీరాజ్‌కపూర్ ప్రసంగిస్తూ ఇండియా, కాంబోడియాలమధ్య చిరంతనంగా నెలకొనిఉన్న సాంస్కృతిక, స్నేహసంబంధాలను పునరుద్ధరించడమే తమ ఈ పర్యటన ఉద్దేశ్యమనీ, ప్రతినిధివర్గంపట్ల కాంబోడియా ప్రజలు ప్రదర్శించిన ఆదరాభిమానాలకు కాంబోడియా ప్రభుత్వానికీ ప్రజలకూ తాను కృతజ్ఞుడను అన్నారు.

ద్వితీయప్రణాళికలో రైల్వేల అభివృద్ధి

రు. 1,125 కోట్ల ఖర్చుతో నూతన లైన్ల నిర్మాణం, పాతవాటి విస్తరణ

న్యూఢిల్లీ, మే 14

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద 842 మైళ్ళ కొత్త రైలుమార్గాల నిర్మాణం, 1607 మైళ్ళ రైల్వే మార్గాల విస్తరణ, 265 మైళ్ళ మీటర్ గేజీను బ్రాడ్‌గేజీగా మార్చడానికి సంకల్పించబడింది.

రైలు ప్రయాణంలో పెరిగిపోతున్న అవసరాలను ఆదుకోవడానికిగాను ద్వితీయ ప్రణాళికాకాలంలో డీసల్‌లోకోమోటివ్‌లను 1293 మైళ్ళ దూరంలో విద్యుదీకరణ చేయడం,826 మైళ్ళకు విద్యుచ్ఛక్తిని ఏర్పాటుచేయడం కూడా ఉద్దేశించబడినవి.

ఈ కార్యక్రమాలకు రు. 1,125 కోట్ల ఖర్చవుతుందని అందనాదేయబడింది. రైల్వే ప్రయాణాలు చాలా పెరిగిపోయిన దృష్ట్యా ఈ మొత్తము సరిపోదని రైల్వేబోర్డుభావిస్తున్నది. ఈ మొత్తాన్ని హెచ్చిస్తేనేగాని ద్వితీయప్రణాళికలో ప్రయాణీకుల రద్దీ తగ్గదని బోర్డు భావిస్తున్నది. బోర్డు రు. 1,400 కోట్లను కోరింది. కాని ఈ మొత్తం రు.1,125కోట్లకు తగ్గించబడింది.

అప్పుడప్పుడు రవాణాపరిస్థితుల్ని సమీక్షించి అవసరమైతే దీనికితగిన కోటాయింపులు చేయడం జరుగుతుందని ప్లానింగ్ కమీషన్-రైల్వేబోర్డుకు హామీయిచ్చినది.

దక్షిణ రైల్వేలో రైలులైన్లను రెట్టింపుచేయడానికి ఉద్దేశించబడిన భాగాలు ఆర్కోణం-జోలార్‌పేట 90 మైళ్ళు, వాల్తేరు, రాజమండ్రి 30 మైళ్ళు, బెజవాడ-గూడూరు 182 మైళ్ళు, జోలార్‌పేట ఈరోడ్ 60 మైళ్ళు, ఆర్కోణం-రేణిగుంట 40 మైళ్ళు.

సెంట్రల్ రైల్వేలోక్రిందివిధంగా దీనళ్ళు ప్రత్యేకపెట్టబడుతాయి: బల్లార్షా-కాజిపేట146 మైళ్ళు, కాజీపేట-సికింద్రాబాద్ 81 మైళ్ళు-నదరన్ రైల్వేలో బెజవాడ-మద్రాసు 266 మైళ్ళు, పూనా-మిరాజ్ 158 మైళ్ళు. సౌత్-ఈస్టర్న్ రైల్వేలో హౌరా-ఖరగ్‌పూర్ 72 మైళ్ళు, దక్షిణ రైల్వేలో కాంబాకాం-విల్లుపురం 100 మైళ్లలో విద్యుచ్ఛక్తి ఏర్పాటుచేయబడుతుంది.

ప్రధాని నెహ్రూ ఇంటి ముందు ప్రదర్శనలు

కాశ్మీర్ విభజనకు అంగీకరించే విధానాన్ని మార్చుకోవాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 14

కొందరు జననాయకు కార్యకర్తలు నిన్న భారతప్రభుత్వ కాశ్మీర్ విధానానికి నిరసనగా ప్రధాని నెహ్రూ యింటిముందు ప్రదర్శనలుజరిపారు. కాశ్మీర్ సమస్యపై తమపైఖరిని వివరిస్తూ ఈప్రదర్శకులు ప్రధానికి ఒక మెమోరాండంను సమర్పించారు.

కాశ్మీర్ విభజన ఇండియా-పాకిస్తాన్‌లమధ్యకాశ్మీర్ సమస్యఅంతిమ పరిష్కారంగా యిటీవల నెహ్రూ సూచించిన విధానానికి ఆ మెమోరాండంలో నిరసన తెలుపబడింది.

"జమ్మూ-కాశ్మీర్ భారతదేశ అంతర్భాగమనే మీ విధానంనుండి యిలా తగ్గివచ్చారో అవగాహన కావడంలేదు. ఈపైఖరిమార్పు కాశ్మీర్‌పై ఇండియా పైఖరిని బలహీనపరిచింది. అందువలన మీరీపైఖరిని మార్చుకొని జమ్మూ-కాశ్మీరులోని పాకిస్తాన్ అక్రమిత ప్రాంతాల విమోచనానికి శక్తికొలది కృషిచేస్తానని దేశానికి హామీయివ్వండి" అని ఆమెమోరాండంలో అభ్యర్థించబడినది.

ఇండియాలో వ్యవసాయ ధరలు

న్యూఢిల్లీ, మే 14

భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ, ఆర్థిక గణాంక కార్యాలయంవారు 1952-53లో భారతదేశంలో వ్యవసాయధరలు అనే పేరుతో ఇటీవల ఒక సంచికనుప్రకటించారు. వ్యవసాయ ధరలను గురించి యింతవరకు ఇట్టి సంచికలు నాలుగు వెలువడ్డాయి.

1953లో ప్రపంచ మొత్తంమీద పంటలు అంతగా పూర్వపు సంవత్సరంలోకంటే బాగా పండినట్లు యీ దేశంలో ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం మొదటిసారిగా 1953లో కొంత ఆర్థికసుస్థిరత ఏర్పడినట్లు యీ సంచికవల్ల తెలుస్తున్నది. కాలమాన పరిస్థితులు సరిగాలేని కొన్ని ప్రాంతాలలోతప్ప తక్కిన అన్ని చోట్ల ఆహార ధాన్యాలేమి వాణిజ్య పంట లేమి, అధికంగా పండాయి. ధరలు కూడా సరసంగానే ఉన్నాయి. ఇట్టి వ్యాపారంవల్ల నూనె గింజలు, నూనెల ధరలు మిన్నంటాయి. కాని పత్తిపంట ఎక్కువగా పండేట్లుకన్పించినందువల్ల ఆ పంటధరలు మాత్రం తగ్గాయి.

సోవియట్ విదేశాంగ విధానంలోని మార్పులు

ప్రపంచ ఉద్రిక్తతనుతగ్గించడానికి దోహదం చేసినట్లు పశ్చిమవర్గాల అంగీకారం

న్యూయార్కు, మే 14

సోవియట్ యూనియన్‌లోను వారి విదేశాంగవిధానంలోను ఇటీవలగా వచ్చిన మార్పుల ఫలితంగా ప్రపంచ ఉద్రిక్తతతగ్గినట్లు పశ్చిమదేశాల దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు అయితే యివి నిజమయిన మార్పులేనా? లేక సోవియట్ కుతంత్రాలా? అని కొందరు సందేహిస్తున్నారు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ ఈ మార్పులను ఇంతకుముందే అభినందించి యున్నారు. స్కాండినేవియా ప్రభుత్వ నాయకులు కూడా వాటిని ప్రశంసించారు.

సోవియట్‌కమ్యూనిస్టుపార్టీ 20వ కాంగ్రెసులోతేలిన ఈమార్పులు వ్యక్తి ఆధిక్యతాభావం, తదితర పాత పద్ధతులను ఖండించినది.

అయితే అమెరికావర్గాల భావాలింకా తెలుపడలేదు. సోవియట్ రష్యా ప్రస్తుతవైఖరివలన ఉత్తర అట్లాంటిక్ సంధిసంస్థ బలహీనపడుతుందని విరోధవర్గాలు భావిస్తున్నవి.

పశ్చిమదేశాలు సోవియట్ వైఖరిలోని మార్పును అవగాహనచేసుకోలేక పోవడంవల్ల తూర్పు దేశాల వైపుచూడడం జరుగుతున్నది.

వడదెబ్బకు 6మంది మరణం

నాగపూర్‌లో సంఘటన

నాగపూర్, మే 14

వడదెబ్బకు గత వారంలో నాగపూర్ నగరంలో 9మంది చనిపోయినట్లు మునిసిపల్ కార్పొరేషన్ మరణరిజిస్టర్ తెలియజేస్తున్నది.

నగరంలో ఉష్ణోగ్రత చాలఎక్కువగా ఉంది. 115 డిగ్రీలను మించిపోతున్నది.

వడదెబ్బ తగిలిన వారికి చికిత్స చేయడానికి 19 కేంద్రాలను తెరవాలని కార్పొరేషన్ నిర్ణయించినది.

జె. రాంరెడ్డి ఎం-ఎల్-ఏగారి పర్యటన

నర్సాపురం, మే 13

జె. రాంరెడ్డిగారు నర్సాపురం తాలూకా గ్రామాలనుపర్యటించారు పర్తి గ్రామంలో శ్రీరాంరెడ్డిగారికి ఘనస్వాగతం జరిగింది. అక్కడక్కడ ప్రజలు తమకుగల ఇబ్బందులను తెలుపుకున్నారు. శ్రీ రాంరెడ్డి తనవిధంగా వారికి సమాధానంచెప్పి ప్రభుత్వానికి వారి ఇబ్బందులను తెలియజేస్తానని వాగ్దానం చేశారు. హరిజనులకు వ్యవసాయ సౌకర్యార్థం భూముల త్రవ్వకానికి డబ్బును ప్రభుత్వంచే ఇప్పించుటకు ప్రయత్నంచేస్తానని రెడ్డిగారు హామీ ఇచ్చారు- ప్రజలు పరస్పరం అవసర సమయాలలో సహకరించుకొనుచు విరోధాలకు స్వస్తి చెప్పాలని విన్నవించారు.

ద్వితీయ ప్రణాళికకు కమ్యూనిస్టుల సమర్థన

శ్రీ పి. సి. జోషిచే కారణాల వివరణ

విజయవాడ, మే 14

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీ పి. సి. జోషి విజయవాడ నగర కమ్యూనిస్టు పార్టీవారు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రభుత్వ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఆశయాలు మంచివి గనుక దానిని బలపరచడానికే తమ పార్టీ నిర్ణయించిన దన్నారు.

అయితే ఈ ప్రణాళికను విజయవంతంగా అమలు జరపడానికి ఆర్థిక మంత్రి సూచించిన విధానాల్ని మాత్రం శ్రీ జోషి వ్యతిరేకించారు. ఈ పద్ధతులు పెట్టుబడిదారీ విధానంలో ఉన్నవి. ప్రజలకు నచ్చేపద్ధతులే ఈ ప్రణాళికను విజయవంతం చేయగలవని ఆయనన్నారు.

ఇటీవలపాల్ఘాట్‌లో జరిగిన పార్టీ చతుర్థ సమావేశంలో చర్చించబడిన ముఖ్యాంశాలలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికఒకటని శ్రీ జోషిఅన్నారు.

అమెరికా, బ్రిటన్‌లాటి సామ్రాజ్యవాద తత్వంగల దేశాలు తమ పారిశ్రామిక ఉత్పత్తుల్ని ఇండియాపై రుద్దడానికిగాను అది వ్యవసాయిక దేశంగానే ఉండాలని వాంఛిస్తున్నాయని శ్రీజోషిఅన్నారు. అందువలన ఈ విషయమై ఎట్టివిదేశీ సహాయమైనా దేశరక్షగా ఉండదు. ఇండియా ఆర్థిక వ్యవస్థను బలహీనపరచడానికే అది ఉద్దేశించబడుతుంది.

ప్రణాళిక ముఖ్యంగా దేశాన్ని పారిశ్రామికం చేయడానికి ఉద్దేశించినందున కమ్యూనిస్టుపార్టి ప్రణాళికనుబలపరుస్తున్నదన్నారు. 'సర్వోదయ' ఆశయం దేశం యొక్క యిబ్బందుల్ని నిర్మూలించడానికి దోహదం చేయదని ఆయనన్నారు.

ప్రభుత్వ వైఖరిలో విప్లవాత్మకమైన మార్పుగా పబ్లిక్ రంగంలో భారీ పరిశ్రమల్ని నెలకొల్పడానికి జరిగిన నిర్ణయంపై తన హర్షాన్ని వెలిబుచ్చుతూ ప్రైవేటు రంగంపై సరియైన కంట్రోలును విధించడానికి అది దోహదం చేస్తుందని శ్రీ జోషి అన్నారు. ఆ విధంగా పెట్టుబడిదారుల ప్రభావం తగ్గిపోయి ప్రజల బలపడి పెరుగుతుంది. పోలిటిబ్యూరో వైపు యిది సక్రమ చర్య.

ప్రణాళికలో కుటీర మరియుచిన్న పరిశ్రమల అభివృద్ధికి అవకాశాన్ని కల్పించడాన్ని కూడ కమ్యూనిస్టుపార్టి ఆహ్వానిస్తున్నది. దీనివలన కళాకారులకు జీవనోపాధి అభివృద్ధి అవకాశాలు వరకు ప్రణాళికలో ఉన్నవని ఆయనన్నారు.

విప్లవాత్మకమైన భూసంస్కరణల ఆవశ్యకతను వివరిస్తూ ప్లానింగ్ కమీషన్ సూచించిన భూసంస్కరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపాలని ఆయనన్నారు.

భాష,సాహిత్యాల ప్రభావం

డా॥ కేస్కార్ వివరణ

ఎర్నాకులం, మే 14

కేంద్ర ప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి డా॥ బి. వి. కేస్కార్ నిన్న యిక్కడ ఐక్యకేరళ సాహిత్యపరిషత్తుకు ప్రారంభోత్సవం చేశారు.

ప్రముఖ సాహితీవేత్తలు తదితరులు కేరళలోని అన్ని ప్రాంతాల నుండివచ్చి ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

కొత్తకోడ్ మలయాళం దినపత్రిక సంపాదకుడు శ్రీ టి.పి. కేశవమీనన్ ఈఉత్సవానికి అధ్యక్షతవహించారు.

డా॥ కేస్కార్ తన ప్రసంగంలో మలయాళం భాషలోని ఉత్తమ రచనల్ని యితర భాషలలోనికి అనువదించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఇంతకుముందు మాజీముఖ్యమంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్ ప్రసంగిస్తూ అఖిల కేరళ సాహిత్య సంస్థ ఆశయఆదర్శాలను వివరించారు.

డా॥ కేస్కార్ తన ప్రసంగంలో పన్యానంలో తాము అభివృద్ధి పథంలోఉన్నామని, భారతదేశానికి స్వాతంత్ర్యం రావడంవలన మిగిలిన అన్నిరంగాలలో కంటె భాష, సాహిత్య రంగాలలో ఎక్కువ అభివృద్ధికలిగినదని అన్నారు. ముస్లింల కాలంలోను, ఆతరువాత బ్రిటిష్ కాలంలోను విదేశీభాష తమపై పెత్తనం వహించినదనిఆయనన్నారు.

పరిశుల భావప్రకటనకు సాహిత్యంఉత్తమసాధనమని డా॥ కేస్కార్ అన్నారు. దేశంయొక్క ఉన్నత భావాలు రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో భాషద్వారానే వెలిబుచ్చబడుతాయని ఆయనన్నారు.

విస్తృత సేద్యం: మొక్కలకు నష్టం?

పూనా, మే 13

ఎక్కువసేద్యం, నీటివసతులు గల ప్రాంతాలలో మొక్కలువ్యాధులకు ఎక్కువ నిరోధాన్ని చూపలేకపోతున్నవని బొంబాయి రాష్ట్ర వ్యవసాయ పరిశోధనా సంఘనివేదికలో పేర్కొనబడింది.

పంటలకు ఎక్కువగా ఎరువులు వేసి, నీరుపెట్టే ప్రాంతాలలో పంటలు రోగాలకు గురయ్యే ప్రమాదం పెరుగుతున్నట్లు గమనించబడిందని ఆనివేదిక పేర్కొన్నది.

పూనా వ్యవసాయ కళాశాలవద్ద పెంచబడిన మొక్కల్ని పరిశీలించగా ప్రారంభ దశలో కఠిన పరిస్థితులు కల్పించబడిన మొక్కలు తరువాతి దశలో బాలాబాగా పెరిగి రోగాల నుండి తట్టుకోగలిగినట్లు తేలింది.

ఖాన్‌సాహెబ్ మంత్రివర్గం

కొనసాగుతుండాలని సుహ్రావర్దీ భావం

లాహోర్, మే 14

పాకిస్తాన్ జాతీయ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ హెచ్-ఎస్ సుహ్రావర్దీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ పశ్చిమ పాకిస్తాన్‌లో జనరల్ ఎన్నికలు రానున్న దృష్ట్యా డా॥ ఖాన్‌సాహెబ్ ముఖ్యమంత్రిగా కొనసాగడమే మంచిదని అన్నారు.

సభలోనే ముస్లింలీగ్ డా॥ ఖాన్‌సాహెబ్‌కు అట్టిహామీని యిచ్చినదని ఆయనన్నారు.

డా॥ ఖాన్‌సాహెబ్ మంత్రివర్గాన్ని బలపరచవలసిందిగా పశ్చిమ పాకిస్తాన్ శాసనసభలోని అవామీలీగ్ సభ్యులకు ఉత్తర్వు చేశారు. ముందు తాను పార్టీ సహోదరులను సంప్రతిస్తానని శ్రీ సుహ్రావర్దీ అన్నారు.

ఇక్కడి రాజకీయ పరిస్థితిని పరిశీలించడానికి నిన్న ఢాకా నుండి వచ్చిన సుహ్రావర్దీ నేడు విమానంలో కరాచీకి బయలుదేరారు.

ప్రభుత్వ గృహంలో గవర్నర్ సుర్జానీ అతిథిగా ఆయన ఉన్నారు.

హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటన

నం. (6) వి/ 9-5.1956.

హైదరాబాదు-(ద) ఎకనమిక్స్ మరియు స్టాటిస్టిక్స్ బ్యూరోలో రెండవ తరగతి సర్వీస్‌లో రిసెర్చ్ ఆఫీసర్ (ఎకనమిక్స్) పదవికొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ప్రకటన నంభవించగల ఖాళీల కొరకు మాత్రమే అన్యగ్రహించుకొనవలెను. ఈ పదవి గెజిటెడ్, శాశ్వతమైనది అనగా 1957 జూలై ఆఖరువరకు ఇది 1955 నం॥ హైదరాబాదు సివిల్ సర్వీసు నిబంధనలు, క్లాసిఫికేషన్, కంట్రోలు, అపీలు మరియు ప్రొబేషనరీ నిబంధనలకు కట్టుబడిఉండును. నియుక్తుడైన అభ్యర్థి వెంటనే డ్యూటీలో చేరి హైదరాబాదులో సేవ చేయవలయును. నియుక్తుడైన అభ్యర్థికి జారీచేయబడిన అధికారపత్రము అతనికి అందినదినమునుండి నెలలోగా అతడు డ్యూటీలో చేరనియెడల రద్దుచేయబడగలదు. ఏదైన ప్రత్యేకకారణమువల్ల ఈ గడువు పెంచబడినయెడల రద్దు చేయబడదు. భారతజాతీయులందరూ అర్హులే కాని 15 సంవత్సరములనుంచి గాని అంతకు మించిగాని హైదరాబాదు రాష్ట్రములో నివసించినవారికి ప్రాధాన్యము ఇవ్వబడును. హైదరాబాదు ప్రభుత్వ ఉద్యోగముల నుండి తొలగింపబడినవారు ప్రభుత్వోద్యోగులు కూడ అర్హులు.

యోగ్యతలు:- (ఎ) ఎమ్ ఏ. డిగ్రీ గాని లేక అంతకంటె ఎక్కువ డిగ్రీగాని ఎకనమిక్స్‌లో పొందియుండవలెను.

(బి) ఎకనమిక్స్ పరిశోధన (రీసెర్చి) గవర్నమెంటులోగాని, లేక గవర్నమెంటు సంబంధము గల సంస్థలోగాని అనుభవముగలవారుగాని లేక కాలేజి లేక యూనివర్సిటీలో ఒక సంవత్సరము ఎకనమిక్స్ శోధనానుభవముకలవారై యుండవలెను.

విధులు:- వివిధ పరిణామికలు మొదలైన వాటియొక్క అరిక లక్షణములకు సంబంధించిన సమాచార సేకరణము, సంగ్రహము చేయుట.

వేతనము:- ఐ. జి. రు. 250-250-15-370-370 ఇ. బి. 15-430-20-450.

వయస్సు:- 14-6-1956 నాటికి 30 సంవత్సరములకు మించియుండకూడదు.

నోటు:- గవర్నమెంటు స్టాండింగ్ ఆర్డర్లప్రకారము నిమ్నజాతులు, నిమ్నతరగతులకుచెందిన అభ్యర్థుల వయస్సు విషయములోను, హైదరాబాదు, గవర్నమెంటు ఉద్యోగస్తుల వయస్సు విషయములోను, మరియు హైదరాబాదు గవర్నమెంటు శాఖలనుండి తొలగింపబడిన వారివయస్సు విషయములోను, రియాయతి ఉంటుంది.

నూతనలు గల నిర్ణీత దరఖాస్తుఫారములు యీ కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయు వేళలయందు (1956 నం॥ మే నెలలో ఉ॥ 8-0 గం॥ నుండి 12-0 గం॥ వరకున్నూ, జూన్ నెలలో ఉ॥ 10-0 గం॥ నుండి సా॥ 3-0 గం॥ వరకున్నూ) ఐ. జి. రు. 1/- నగదు కట్టినగాని లేక హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమిషన్ కాస్త్రిడు హైదరాబాదు స్టేట్ బ్యాంకుపేర రు. 1/- కాస్త్రిడు పోస్టల్ ఆర్డర్ పంపినగాని పొందగలరు. (చెక్కులు డ్రాపులు స్టాంపులు మనియార్డర్లుఅంగీకరింపబడవు) నియమితఫారములపై దరఖాస్తులు రు. 5/- లు కాస్త్రిడుపోస్టల్ ఆర్డరుతో (నిమ్నజాతులు, నిమ్నతరగతులకు రు. 1-4-0 లు మాత్రమే) ఈ క్రింద సంతకము చేసినవారికి 1956 నం॥ జూన్ 14 వ తేది లోపల పంపవలెను.

గవర్నమెంటు ఉద్యోగస్తులు తమ దరఖాస్తులను సరియైన మార్గముద్వారా పంపవలెను. ప్రభుత్వోద్యోగులు తమ స్వలాభము కొరకు నియమిత ఫారములమీద రెండు దరఖాస్తులు పంపవలెను. ఒక దరఖాస్తు అవసరమైన డాక్యుమెంట్లతో సరియైనమార్గము ద్వారాయని నర్పిస్తేచేస్తూ సరాసరి కమీషన్‌కు పంపవలెను. మిగతా వివరములకు ఈ క్రిందివారితో సంప్రదించవలెను.

కార్యదర్శి
పబ్లిక్ సర్వీస్ కమీషన్
మామిడిపల్లి పర్కక్కన, సోమాజిగూడ, హైదరాబాదు-(ద)-4.

సెంట్రల్ రైల్వే

స్టోర్సులు కొనుటకు టెండర్లు

సికింద్రాబాద్ మెట్టుగూడ సెంట్రల్‌స్టోర్సు డిపోవద్ద ఖాళీ కిరోసిన్ ఆయిల్ టిన్నులు కొనుటకు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సువారు టెండర్లు కోరుచున్నారు. టెండర్‌ఫారము బొంబాయి వి.టి. వారి కార్యాలయమునుండి లేక అసిస్టెంటు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు (జనరల్) మెట్టుగూడ, సికింద్రాబాదునుండి రు. 2/లు (వాపసు ఇవ్వబడదు.) చెల్లించి పొందవచ్చును. మనియార్డర్లుగాని లేక నగదుగాని చెల్లింపబడవలెను. టెండరు 6-5- కీవ తేదీ సా॥ 3 గంటలకు ముగించబడును.

రచయితలకు సూచన

వార్తలు పంపువారు "సంపాదకులు గోలకొండ పత్రిక" అనివ్రాయక కార్యాలయోద్యోగుల పేర్లతో పంపుచుండుట చాలదినములనుండి గమనించుచున్నాము. ముందునుండి సంపాదకులు గోలకొండ పత్రిక అను చిరునామాకు మాత్రము వార్తలు పంపగలరు. మాకార్యాలయ వ్యక్తులపేర పంపవలదని కోరుచున్నాము. ఆఫీసుకు సంబంధించిన వ్యవహారములకు ఉత్తర ప్రత్యుత్తరములు మేనేజరు పేర జరుపగలరు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

అమ్మకమునకు

సెకండుహ్యాండు ఇంగ్లీషు కేసులు కొలది సంఖ్యయే మిగిలి యున్నది. సెట్టు (రెండు పీసులు) రు. 5-5-0 కల్దారు మాత్రమే.

మేనేజరు
గోలకొండ పత్రిక.

రేడియో

హైదరాబాద్
411.0 మీటర్లు (730కిలోసై)
బుధవారం, మే 16

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 6-55, కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 తె-ఆర్- ప్రేమ, తె- ఆర్-లోదాటుని, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఖయాల్, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మిశ్రమాధురి (రికా), 12-50 మ-వా, 1-00 శాస్త్రీయ సంగీత్ (రికా), 1-10 గానమంజరి (రికా), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 పిల్లకుప్పుస్వామి-వయోలిన్, 6-00 కన్నడ కార్యక్రమము 6-30 క్రీడారంగము సమీక్ష, 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ మనిషి-మండి కథానిక రచన: శ్రీనివాసరావు మంత్రి, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ గ్రామాభ్యుదయము నదాశివరావుపేట జాతీయవిస్తరణ పరిణామశాఖాంతపు గ్రామసేవక్‌తో పరిచయం, జానపద గేయం (రికా), వార్తలు, అభిప్రాయాలు, బజారుధరలు, వాతావరణము, 7-45 ఎం-హెచ్-ఖాన్: ఘజల్, 8-00 ఉపాసంబుద్ధి రచన: డా॥ వేమూరి వేంకటరామనాథం, 8-30 బొద్దకళపై ప్రసంగం (ఢిల్లీనుండిరిలే), 8-50 ఎం. హెచ్ ఖాన్: ఘజల్, 9-00 అం.వా, 9-15 ఉ-వా, 9-30 మాద్రకుని మృచ్ఛకటికనుండి ఒకదృశ్యము 9-45 సాదిక్ గీత్, ఘజల్, 10-00 హిందూస్తానీ శాస్త్రీయసంగీతం (బొంబాయినుండి రిలే), 11-00 ప్రసార సమాప్తి.

తిరువాన్కూరు అమ్మకం పన్ను సవరణ బిల్లు

న్యూఢిల్లీ, మే 14

1956 వ సంవత్సరపు తిరువాన్కూరు- కొచ్చిన్ అమ్మకం పన్ను (సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలియజేశారు.

వాడపల్లి వ్యాపారులు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఎజంటు
టెలిఫోన్ నం. 4941
(గల్దారుపేట్లు)

హయిదరాబాద్ 14-5-1956
120 శేర్ల వల్లా ఒక్కంజికి

దొడ్డుబియ్యంకొ॥	45-0-0	47-0-0
దొడ్డుబియ్యంశా॥		50-0-0
సంబర్లు కొ॥	48-0-0	49-0-0
సంబర్లు శా॥	52-0-0	53-0-0
సాంబర్లు కొ॥	56-0-0	58-0-0
సాంబర్లు శా॥	65-0-0	66-0-0
నూకలు	33-0-0	38-0-0
వరంగల్ సాం॥కొ॥	57-0-0	58-0-0
వరంగల్ సాం॥శా॥	68-0-0	72-0-0
కందులుపెద్దవి	42-0-0	44-0-0
కందులుచిన్నవి	38-9-0	39-14-0
మినుములు	58-0-0	62-8-0
లంకలు	32-0-0	32-8-0
సెనగలు	37-7-0	37-13-0
బెల్లం	32-0-0	36-0-0
తెల్లజొన్నలు	40-0-0	44-0-0
పచ్చజొన్నలు	32-0-0	33-12-0
మిరపకాయలు	190-0-0	240-0-0
దొడ్డుమిర్చి	140-0-0	180-0-0
పసుపు	100-0-0	10-80-0
పెనక్కు	38-0-0	41-0-0
ఉల్లిగడ్డ కొత్తది	8-0-0	9-8-0
చింతపండు కొ॥	45-0-0	49-0-0
కుసుములు	43-0-0	44-0-0
తెల్లనువ్వులు	95-0-0	116-0-0
ఇలాతిపలుకు		58-8-0
జోధన శక్కరి (నం॥ 13)		89-8-0
ఆముదాలు		59-0-0
పెద్దకందిపప్పు	53-0-0	55-0-0
చిన్నకందిపప్పు	48-0-0	50-0-0
శనగపప్పు	45-0-0	46-0-0
పెసరపప్పు	63-0-0	66-0-0
మినుపపప్పు	85-0-0	86-0-0
లంకపిండి		42-8-0
ధనియాలు	60-0-0	63-12-0
అవాలు		90-0-0
పులుపలు	22-0-0	22-8-0

12 శేర్ల మణుము

అల్లం	8-8-0	9-0-0
యెల్లిగడ్డ	4-0-0	7-8-0
పల్కానూనె		16-4-0
ఆలుగడ్డ		4-4-0

40 శేర్ల మణుము

నెయ్యి	105-0-0	120-0-0

ఈప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము- గిట్టినపరుకులు పంపవచ్చును- తెప్పించుకోవచ్చును-

'హిందీ అకాడమీ' స్థాపన

హైదరాబాద్, మే 14

పలువురు సాహితీవేత్తలు, ప్రముఖ వ్యక్తులు కలిసి "హిందీ అకాడమీ"ని హిందీ సాహితీ పురోభివృద్ధి నిమిత్తం స్థాపించారు. ఈ అకాడమీ ద్వారా లభ్యమైన పాత్రములను అచ్చొత్తించి ప్రచురించడమే కాక ఇతర సాహితీ సంస్థలద్వారా లభ్యమగు, సాహితీ, సాంకేతిక, రీసెర్చికి సంబంధించిన పుస్తకాలను కూడ ప్రచురించుటకు పూనుకుంటుంది.

ఈ అకాడమీ యొక్క ముఖ్య వ్యక్తులు డా॥ భగవంతమ్, వైస్ ఛాన్సెలర్, ఉస్మానియా విశ్వవిద్యాలయ వివిధ శాఖాధ్యక్షులు, ప్రిన్సిపాల్సు, కాలేజీ అధ్యాపకులు, ప్రముఖ వ్యక్తులు, ఇతర సాంఘిక కార్యకర్తలూ, రచయితలూ ఉంటారు. 1956లో హిందీ అకాడమీ కార్యవర్గ సభ్యులు ఉంటారు. డా॥ భగవంతమ్, శ్రీ వైద్యనాథ్ చతుర్వేది, శ్రీ పండిత నరేందర్, డా॥ గయాప్రసాద్ శాస్త్రి, ప్రొ॥ అబ్దుల్ ఖాదర్ సర్వరీ, డా॥ యస్. డి. సెతల్వాడ్, ప్రొ॥ లక్ష్మీరంజనమ్, ప్రొ॥ వంశీధర్ విద్యాలంకార్, డా॥ యస్. శ్రీదేవి, శ్రీమతిసుశీలాదేవి విద్యాలంకృత, శ్రీరామ్‌కుమార్ ఖండేల్‌వాల్, డా॥ యస్. వి- సుబ్బారావు, శ్రీ బద్రీ విశాల్ పిట్టి, శ్రీరాజ్‌కిషోర్ పాండే-

ఐ.ఎన్.టి.యు.సి.

స్థానికశాఖలోని చీలికలు తగ్గిన వైనం

హైదరాబాద్, మే 14

ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు హైదరాబాద్ శాఖలో వచ్చిన చీలికలు సమసిపోయే అవకాశాలు ఏమీ కనిపించడం లేదని తెలుస్తున్నది.

ఇటీవల సూరత్‌లో జరిగిన ఐ.ఎన్.టి.యు.సి. మహాసభ వివాదాలు విరమించుకొనాలని, పోటీ సంస్థ నాయకుడు శ్రీ సంజీవ-రెడ్డిని తిరిగి ఐ.ఎన్.టి.యు.సి. లో చేర్చుకోవాలని స్థానిక నాయకులకు సలహాయిచ్చింది.

ఐ-ఎన్-టి-యు-సి- అధ్యక్షుడు శ్రీ జి. అంజయ్య శ్రీ సంజీవరెడ్డి తాను నెలకొల్పిన స్టేరింగ్ కమిటీని రద్దుచేస్తే తిరిగి ఐ.ఎన్.టి.యు.సి. లోనికి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. కాని సంజీవరెడ్డి ఈ ప్రతిపాదనను ఆమోదించలేదు. వచ్చే మాసంలో కొత్త ఎన్నికలు జరుగుతాయి.

ఈ చీలికల కారణంగా ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గంలో హైదరాబాద్‌వారికి ప్రాతినిధ్యం లభించలేదు.

సంస్కృత వ్యాకరణ పోటీ

హైదరాబాద్, మే 14

సంస్కృత భాషలో వ్యాకరణమును ప్రోత్సహించు నుద్దేశ్యముతో సంస్కృత భాషాప్రచారిణీ సభ హైదరాబాదు శాఖవారిచే సంస్కృత వ్యాకరణ పోటీ నిర్వహింపబడగలదు. ఉత్తమ వ్యాసమునకు ప్రథమ బహుమానము రు. 50 లు గాని, అంతవిలువగల స్వర్ణ పతకముగాని యివ్వబడును. సభవారిచే జరుపబడనున్న వార్షికోత్సవ సభలో నీబహుమతి ప్రదానము జరుగును. "సంస్కృతభాషా ప్రచార సాధనాని" యనుశీర్షికపై, దేవనాగరలిపిలో 20 పుటలకు (ఫుల్‌స్కేపు సైజు) మించకుండ, ఒకే పైపున వ్రాసి రాగల జూన్ 15 వ తేదీలోగా కార్యదర్శికి వ్యాసములు చేరునటుల పంపవలయును. వ్యాసకర్తలు పోటీలో పాల్గొనువారికి ప్రవేశ రుసుములేదు. వివరములు బడయగోరువారు శ్రీ బి.వి.సుబ్బారాయుడు, కార్యదర్శి, అడ్వకేటు, జాంబాగ్, హైదరాబాదు (దక్కన్) అని వ్రాయవచ్చును.

బొంబాయికై సత్యాగ్రహం

హైదరాబాద్, మే 14

ప్రముఖ మరాట్వాడా పెజంట్సు అండ్ వర్కర్సు పార్టీ నాయకుడు శ్రీ ఆర్.పి. దేశ్‌ముఖ్, ఎం.ఎల్.ఏ. బొంబాయి నగర భవిష్యత్తుపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా సత్యాగ్రహం చేయడానికి నిర్ణయించారు.

ఆంధ్ర హోం శాఖలో ప్రత్యేక విభాగం

రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యల పరిశీలనకు

కర్నూలు, మే 14

ఆంధ్ర, తెలంగాణల విలీనీకరణ వలన తలెత్తే సమస్యల్ని పరిశీలించడానికిగాను ఆంధ్రప్రభుత్వం హోంశాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పినది.

రాష్ట్రాల పునర్నిర్మాణబిల్లు విషయాల్ని చూడడానికి నియమింపబడిన ఉద్యోగులు ఈ విభాగంలోనికి తీసుకోబడుతారు.

రాష్ట్రాల పునర్నిర్మాణంపై యిటీవల హైద్రాబాద్‌లో సెక్రటేరియట్ స్థాయిలో జరిగిన రెండు సమావేశాల వివరాలను చీఫ్ సెక్రటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డితో గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది, ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి విశాఖపట్నంలో చర్చలు జరిపారు.

నిన్న విశాఖపట్నంనుండి యిక్కడికి వచ్చిన శ్రీ పుల్లారెడ్డి మే 18,19 తేదీలలో న్యూఢిల్లీలో హోంశాఖలో జరుగనున్న ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఆంధ్ర తరఫున పాల్గొంటారు.

ఆంధ్ర రాష్ట్ర ద్వితీయ ప్రణాళిక

కేటాయింపు హెచ్చించబడ్డ లేదని వివరణ

కర్నూలు, మే 14

ఆంధ్ర రాష్ట్రానికి కేటాయింపబడిన ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొత్తం రు. 118.84 కోట్లలోమార్పు ఏమీ జరగలేదని ఆంధ్ర ప్లానింగ్ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న యిక్కడ విలేఖరులకు చెప్పారు.

ఈ మొత్తం రు. 146 కోట్లకు హెచ్చింపబడుతుందని యిటీవల పత్రికా వార్తలు వెలువడినవి.

న్యూఢిల్లీలో జరిగిన జాతీయాభివృద్ధి కౌన్సిల్ రెండు రోజుల సమావేశంలో పాల్గొని నిన్న యిక్కడకు తిరిగి వచ్చిన శ్రీ వెంకటరావుగారు జాతీయ ప్రణాళిక మొత్తం ప్రమాణం హెచ్చింపబడలేదన్నారు.

వ్యవసాయ సమాచార కార్యాలయాలు

న్యూఢిల్లీ, మే 14

దేశంలో ఆరు రాష్ట్రాలలో అంటే హిమాచల ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహారు, ఖోషాలు, తిరువాన్కూరు-కొచ్చిన్ పశ్చిమబెంగాలు రాష్ట్రాలలో వ్యవసాయసమాచార కార్యాయాలు నెలకొల్పబడ్డాయనీ, ఉత్తరప్రదేశ్, హైదరాబాద్ అస్సాం, ఒరిస్సా, ఆంధ్ర, మద్రాస్ రాజస్థాన్, సౌరాష్ట్ర, అజ్మీరు, వింధ్యప్రదేశ్, పంజాబు, పెప్సూ రాష్ట్రాలలో వర్తమాన సంవత్సరములో ఈ కార్యాలయాలు నెలకొల్పబడినవని కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశముఖ్ లోక్‌సభలో శ్రీ మాదయ్యగౌడ్ అడిగిన ప్రశ్నకు జవాబుచెప్పారు.

యాత్రిక పరిశ్రమ అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 14

ద్వితీయ ప్రణాళికా కాలంలో చిత్తోరఘర్ వరతదితర ప్రముఖ యాత్రిక కేంద్రాలవద్ద సౌకర్యాలను పెంపొందించడానికి గాను కొన్నిపథకాలు పరిశీలించబడుతున్నాయని రవాణాశాఖ ఉపమంత్రి, శ్రీ ఎ. వి. అలగేశన్ లోకసభలో శ్రీ శక్తిదర్శన్ అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్పారు.

యాత్రిక పరిశ్రమ అభివృద్ధిపై పత్రికలలో ప్రకటనలు చేసినందుకు 1954-55వ సంవత్సరంలో భారతదేశంలో 6,798 రూ. విదేశాలలో 93వేల రూపాయలూ వెచ్చించబడిందని శ్రీ అలగేశన్ లోకసభలో శ్రీ ముల్లాఅబ్దుల్లా భాయి అడిగినప్రశ్నకు జవాబు చెప్పారు.

కార్మికుల పదయాత్ర

తమ ఇబ్బందులను ముఖ్యమంత్రికి విన్నవించడానికై

హైద్రాబాద్, మే 14

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారికి తమ అభ్యర్థనలను తెలియజేస్తూ మెమోరాండంను సమర్పించడానికిగాను షక్కర్ నగర్ సుగర్ ఫ్యాక్టరీ కార్మికులు రెండు జట్టులుగా హైద్రాబాద్‌కు పదయాత్ర ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

మొదటిజట్టు 12 గురు కార్మికులతో మే 12 వ తేదీన నిజామాబాదునుండి బయలుదేరింది. రెండవ జట్టు ఆదురునాడు బయలు దేరింది.

ఆబిడ్‌రోడ్ వద్దగలనిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్యాలయం ముందుకూడ కార్మికులు సత్యాగ్రహం చేస్తారు.

హైద్రాబాదు రాష్ట్ర విశ్వకర్మ సమ్మేళనం

హైద్రాబాద్, మే 14

శ్రీ దుర్ముఖి నామ సం॥ వైశాఖ శు॥ 10 మరియు 11 లు శని, ఆదివారములలో (వి 19, 20 మే 1956) శ్రీ రాజా ప్రకాశగిరిజికోటీ, సుల్తాను బజారులో హైద్రాబాద్‌రాష్ట్ర విశ్వకర్మ సమ్మేళనము దినవసుదహరించిన కార్యక్రమానుసారముగా జరుగగలదు.

19 మే శనివారము ఉదయం 8 గంటల నుండినభ ప్రారంభం, ఉదయము 10-00 నుండి 10-30 వరకు ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసము. పగలు 2-00 గంటలనుండి 3 గంటల వరకు మహిళాసభ, విషయ నిర్ణయసభ 3 గంటలనుండి సాయంత్రము 5 గంటల వరకు. అధ్యక్షులు శ్రీ ధర్మలింగాచారి బి.కాం. ఆనర్సుగారు.

బహిరంగసభ సాయంత్రం 6-00 గంటలనుండి రాత్రి 9 గంటలవరకు అధ్యక్షులు శ్రీ జయసేనగారు-

వి 20 మే ఆదివారము: అధ్యక్షులు శ్రీ ధర్మలింగాచారి బి.కాం. ఆనర్సుగారు. బహిరంగసభ సాయంత్రము 6 గంటల నుండి 9 గంటల వరకు. అధ్యక్షులు శ్రీ జయసేనగారు.

టౌను కమిటీ ఘనస్వాగతం

మంత్రి కె. వి. రంగారెడ్డి సన్మానం

సేరామ్, మే 14

రెవెన్యూమంత్రి శ్రీ కె-వి.రంగారెడ్డి గతవారంసేరామ్ ప్రాంతపు పర్యటన సందర్భంలో విద్యాలయానికి శంకుస్థాపనగావించారు. అక్కడినుండి కాలూకా ప్రజలు శ్రీరంగారెడ్డికి ఘనంగాసన్మానింపబోగా వేగిస్తూ డాక్ బంగ్లాకు తీసుకువెళ్ళారు. అక్కడ పోలీసుశాఖవారు ఏర్పరచిన గార్డుఆఫ్ ఆనర్‌ను స్వీకరించారు.

మంత్రిగారికి టౌనుకమిటీతరఫున పూలమాలవేశారు.

దోపిడి దొంగల నాయకుని అరెస్టు

అహ్మదాబాద్, మే 14

బొంబాయిరాష్ట్ర ప్రత్యేక పోలీసుదళం బనస్కాంత జిల్లా సరిహద్దులలో గస్తీ తిరుగుతూ ప్రముఖ దోపిడి దొంగల జట్టుకు నాయకుడైన రథ నరబత్ అనే వానిని అరెస్టు చేశారు.

మంథెన మునిసిపల్ వ్యవహారాలు

మంథెన, మే 14

తనకు, కొందరు సభ్యులకు మధ్య వివాదంపెరగగా మే 9వ తేదీన మంథెన మునిసిపల్ కమిటీ అధ్యక్షుడు శ్రీ రఘునాథ్‌రావు సమావేశాన్ని ముగించివేశారు.

రోడ్డు నిర్మాణంపై చర్చలు జరిగిన సందర్భంలో కొందరు కాంగ్రెసు మరియు పి. ఎ[illegible] అధ్యక్షుని కొన్నిమాటలు తరం తెలిపారు. అవి [illegible] విరుద్ధమైనందున ఉపసంహరించుకొనవలసిందిగా కోరారు. వాటిని ఉపసంహరించుకోలేదని అధ్యక్షుడు అన్నారు.

అధ్యక్షుడు సమావేశాన్ని పోయిన తరువాత సభలో నున్నవారు శ్రీ-శ్రీరాములు, ఎం.ఎల్.ఏ. (కాం)ను అధ్యక్షత వహించవలసిందిగా కోరారు- ఈ విషయంలో తగుచర్యలు కైకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించబడింది-

ఎ. ఎన్. ఎస్.

వర్తకులకూ, మిల్లు యజమానులకూ

సువర్ణఅవకాశము

అరటన్ను వరకూ తూయగల సెకండు హ్యాండ్ ఎవరీ వేయింగ్ మెషిన్, బాట్లలో సహా చక్కగా పనియిచ్చుచున్నది. ముఖాముఖి ధర విచారించుకొనవచ్చును.

మేనేజరు
గోలకొండ పత్రిక.

నేటి రాత్రి నేటి రాత్రి

AVM PRODUCTIONS

ఏ.వి. యమ్. వారి

'భాయి భాయి'

తా: అశోక్‌కుమార్, కిషోర్‌కుమార్,

ప్రభాత్ అజంతా

హైద్రాబాదు. సికింద్రాబాదు.

మస్లిమిటెడ్ రిలీజ్.

ప్రేక్షకులు, గగుర్పాట్లు, వినోదకరము, ఆశ్చర్యపఱచు ఫీట్లను చూచి హైద్రాబాదులో ప్రతివారు తెప్పుకొనుచున్నారు.

నేడు 2 ఆటలు

6-30 గం॥

9-30 గం॥కు.

కమల సర్కస్

ద్వితీయ మహత్తర ప్రదర్శనము.

ఎగ్జిబిషన్ గ్రౌండ్సు, హైద్రాబాద్.

ఒంటెలు- సింహములు- పెద్దపులులు- ఏనుగులు- గుర్రములు- కుక్కలు-

180 నిమిషములలో 180 గగుర్పాట్లు పుట్టించు ఫీట్లు

రేట్లు:- రు. 4-8-0; రు. 3-6-0; రు. 2-4-0; రు. 1-2-0; రు. 0-9-0.

అడ్వాన్సుబుకింగ్:- ఉదయం 9-0 గం॥ నుండి 12-0 గం॥ వరకు.

ఆటలు టోళాలలోను మరియు ఉన్నత తరగతులకు మాత్రమే.

(మరియు) శ్రీలక్ష్మి పర్దా ఏర్పాట్లు గలవు. (ఫోన్ నెం. 4850.)

శివరాంపల్లెలో హిందీ శిక్షణ శిబిరము 15-5-56 మంగళవారం సాయంత్రం 6 గంటలకు శివరాంపల్లి గ్రామసేవా కేంద్రంలో హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావు గారి అధ్యక్షతన శిక్షణ శిబిరసమాప్తి ఉత్సవము జరుపబడును. ఈ సందర్భంలో పంచభాషాకవి సమ్మేళనము కూడ ఏర్పాటు చేయబడినది.

గోలకొండ పత్రిక

వివరములు

(అంతరపునందికతో సహా)

సర చందా ...	రు. అ. పై 25-0-0
సంవత్సర చందా ...	13-0-0
హైదరాబాదు సాలు చందా ...	6-12-0
నాలుగు ఆదివారము ...	0-1-6
సర దినములు 1 అణా	

ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ ప్రకటనలు:-
కాలమంగుళం ఒక్కంటికి ... రు. 4/-
డిస్ప్లేట్ ప్రకటనలు:-
101 అం॥ పైబడిన ... 2-0-0

కాంటాక్టు స్థలము ఒక సంవత్సరంలోగా వినియోగించుకొనవచ్చును. లీగల్, కంపెనీ ప్రాస్పెక్టస్ రైల్వే మునిసిపల్ మరియు ప్రభుత్వ ప్రకటనలకు కాలం అంగుళం ఒక్కంటికి రు. 6/- చొ॥ ఛార్జి చేయబడును. మొదటి పేజీకి 25% అదనము- మొదటి పేజీకనీసము స్థలము 2అం॥ X2 కాలములు.

ఇయర్ పేనెల్స్ (సైజు 2X2అం)
ప్రకటన ఒకటికి
క్లాసిఫైడ్ రు. 8/-
డిస్ప్లేట్ కనీసము 25 ప్రకటనలు రు. 6/-

మేనేజరు
గోలకొండ పత్రిక
హైదరాబాద్-(దక్కన్)

కావలెను

మలకపేట ఏ॥ జా॥ హైస్కూల్‌లో (Madrasa-Ghaza, Malakpet, Hyderabad) యీ సంవత్సరము జూలాయి నెలనుండి, తెలుగు మీడియములో ఎనిమిదవ తరగతి ప్రారంభింపబడుచున్నది. ఈ సందర్భములో తెలుగుభాషలో బోధనీయగల, అనుభవముగల దిగువ టీచర్లు కావలెను.:-

1. బ్రెయిన్డు గ్రాడ్యుయేటు- "ఇంగ్లీషులో ప్రత్యేక ప్రతిభకలిగి, సయిన్సు, మాధమేటిక్సు బోధచేయుటకు.
2. బ్రెయిన్డు మెట్రిక్యులేటు- ఇంగ్లీషు, సయిన్సు, మాధమేటిక్సు- మిడిల్ తరగతులకు అధ్యాపన చేయుటకు.

దరఖాస్తులు 25-5-1956 తేదీలోపుగ గౌరవ కార్యదర్శి పేర పంపేది.

గొప్ప వేలం

డైరెక్టర్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్ బొంబాయి వారి అనుమతిప్రకారము హైద్రాబాదు స్టేషన్‌రోడ్‌లోని హబీదాద బిల్డింగ్‌వద్ద 16-5-56 తేది ఉ॥ 11-30 గం॥ ఖాళీ పీపాలు, సికింద్రాబాదు ముషీరాబాదులోని మోహన్ రెడ్డి గోడౌను వద్ద 17-5-56 తేది ఉ॥ 11-30 గం॥ లకు బ్యాలన్సు ఖాళీపీపాలు, సికింద్రాబాదు ఫెలిగ్రాఫ్ డివిజన్ సబ్‌డివిజనల్ ఆఫీసువద్ద మ॥ 12-30 గం॥ ట్యూబులు త్రిమల్‌గిరి సప్లయి డిపోవద్ద 18-5-56 తేది ఉ॥ 10-30 గం॥ పౌడర్ ఫిల్లర్ మొదలగునవి వేలం వేయబడును.

వివరములకు సంప్రదించండి.

మెసర్స్: గురుదత్‌సింగ్ బేంట్‌సింగ్
గవర్నమెంటు ఆక్షనర్లు,
251/1, నానాపేట్ పూనా-2

6 వ సంయుక్త వారం
జ్యూపిటర్ పిక్చర్స్‌వారి
'నయా ఆద్మీ'
(హిందీ)
తారలు, అంజలీదేవి, యన్. టి. రామారావు, జమున, గోప్, అన్వర్ హుస్సేన్.
దర్శకత్వం:- సి. పి. డిక్సిట్
నిర్మాతలు:- యం. సోమసుందరం.
రాయల్ క్రిష్ణ మనోహర్
హైద్రాబాద్. హైద్రాబాద్. సికింద్రాబాద్.
(Cima) రాజశ్రీ పిక్చర్ విడుదల.

ఇంగ్లండుకు దొంగ పాస్‌పోర్టులు

ఆరుగురు భారతీయులకు ప్రవేశ నిరాకరణ

న్యూఢిల్లీ, మే 14

దొంగ పాస్‌పోర్టులతో వచ్చిన కారణంగా ఇంగ్లండునుండి తిప్పి పంపివేయబడిన ఆరుగురు భారతీయులు ఎయిర్ ఫ్రాన్సు విమానంలో యిక్కడికి వచ్చారు.

ఢిల్లీ పోలీసులు వారు విమానం దిగగానే అరెస్టుచేశారు.

ఒక్కొక్కరు రు. 5,500 ఖర్చుచేసి న్యూఢిల్లీ పాస్‌పోర్టు బుకింగ్ కంపెనీనుండి తామీ పాస్ పోర్టుల్ని పొందినట్లు వారు పోలీసులకు చెప్పారు.

ప్రెసిడెంటుగా నానర్

కైరో, మే 14

జూన్ 23 వ తేదీన జరుగనున్న ఈజిప్టు రిపబ్లిక్ తొలిఅధ్యక్షుని ఎన్నికకు ప్రధాన మంత్రి కల్నల్ నాసరును ఈజిప్టు రివల్యూషన్ కమాండ్ కౌన్సిల్ నామినేట్ చేస్తుందని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రెసిడెంటు ఆరేండ్లపాటు పదవిలో ఉంటారు. జూన్ 23 వ తేదీన పత్రికా వార్తల సెన్సార్‌షిప్పు నడలించబడుతుంది. ఆరోజున జనవరిలో రూపొందించబడిన నూతన రాజ్యాంగాన్ని ఆమోదించడం లేక త్రోసివేయడానికి ఈ జిప్టుప్రజలు ఓట్లు వేస్తారు.

ఐదేండ్లపాటు అధికారంలో ఉండగల జాతీయశాసనసభ జూలై 23 వ తేదీన తొలిసారిగా సమావేశమౌతుంది.

కేంద్ర బాయిలర్ల బోర్డు సమావేశం

శ్రీనగరు, మే 14

పర్యాటక, గృహ నిర్మాణం, సప్లయి శాఖ కార్యదర్శి శ్రీ ఎం.ఆర్. నబ్‌చేవ్ కేంద్ర బాయిలర్లబోర్డు 21 వ సమావేశాన్ని ప్రారంభిస్తూ బోర్డువారు భారతీయ ప్రమాణ నిర్ణయ సంస్థతో సన్నిహితంగా సహకరించ నిశ్చయించినందుకు సంతోషం వెలిబుచ్చారు.

బోర్డు సమావేశంలో ఇండియన్ బాయిలరు నిబంధనలలో చేయవలసిన మార్పుల విషయమై చర్చజరుగుతుంది. బాయిలరు ఇనస్పెక్టర్లుచేసే పని చాలా ముఖ్యమయినదనీ ఆపరేటర్ల శిక్షణ విషయంలో తగుశ్రద్ధ వహించాలనీ ఆయనన్నారు.

జుజ్జాలరావుపేటలో బహిరంగ సభ

ఖమ్మం, మే 12

ఖమ్మం తాలూకా జుజ్జాలరావుపేట గ్రామంలో గ్రామ యువజన కాంగ్రెసు ఆధ్వర్యంలో ఒక బహిరంగసభ జరిగింది. గ్రామ యువజన కాంగ్రెసు కన్వీనర్ అధ్యక్షత వహించారు.

చుట్టుపట్టు గ్రామాలనుంచి అనేక వందలమంది సభకు వచ్చారు.

సభను జిల్లాకార్యక్షక సమితి అధ్యక్షులు బి. లింగం వెంగళరావుగారు ప్రారంభిస్తూ ప్రజాస్వామ్య విధానాలను ధిక్కరించటానికి ప్రయత్నం చేయటం, నైతికంగా కొనుండా పట్టవ్యతిరేకమైనదర్య అని అన్నారు. ప్రజలకు సేవచేయటంలో గ్రామస్తులకు నిర్మాణ కార్యక్రమములో సహాయపడి వారి పురోభివృద్ధికి పాటుపడటమే యువజన కాంగ్రెస్ కర్తవ్యమై యున్నదని అన్నారు. అట్టి యువజన కాంగ్రెసు నిర్వహణచే కార్యక్రమంచూచి అక్కసుపడటం దానిపై దుష్ప్రచారాలు చేయటం విచారకరమున్నారు.

ప్రస్తుతం ఖమ్మంజిల్లా కాంగ్రెసు కమిటీ అక్రమాలను అన్యాయాలను ఎదుర్కొనటానికి సిద్ధంగా వున్నది. యికముందు ప్రజలపై పెత్తనం చెలాయించే వారి ఆటలు సాగవని అన్నారు.

తర్వాతజిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ. వెంకటరామారావుగారు మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంభూసంస్కరణలను చాలా సులభంగా పరిష్కరించింది. అన్నారు.

భూసంస్కరణలను విజయవంతం చేసి కౌలుదార్ల ప్రతి భూస్వామిపైన ఉన్నదన్నారు. ప్రతి భూస్వామి ఈ భూ సంస్కరణలను విజయవంతం చేయటానికి ప్రభుత్వంలో సహకరించి పనిచేయాలన్నారు. కాంగ్రెస్ సంస్థ 60 సంవత్సరాలనుంచి ప్రజాసేవచేస్తూ వున్నది. అన్నారు.

తరువాత శ్రీ వెంకటరామారావుగారు ప్రజలను, ముఖ్యంగా ధనికులను నిర్మాణ కార్యక్రమంలో వివిధరకాలుగా సహాయపడాలని విజ్ఞప్తిచేశారు- తర్వాత జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా మాట్లాడుతూ యీగ్రామ యువకులు గ్రామ పునర్నిర్మాణంలో చేస్తున్నకృషికి వారిని అభినందిస్తున్నానన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వంలో ప్రజలందరికి సమానమయిన హక్కులు వున్నవిఅన్నారు. ప్రభుత్వం యీ మధ్య ప్రవేశపెట్టబడిన భూ సంస్కరణల ప్రత్యేకతనుగురించి వాటివల్ల కౌలుదార్లకు కలిగిన లాభాలను గురించి శ్రీ హీరాలాల్‌గారు విశదపరిచారు. తరువాత జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీకొలిపాక కిషన్ రావుగారు మాట్లాడుతూ యిప్పటికి 20 సంవత్సరముల క్రితం యీ గ్రామంలో కాంగ్రెసు త్రివర్ణపతాకంఎగురవేశాము. అదే పతాకాన్ని ఈనాటి యిక్కడి భూస్వాములు, జమీందార్లు కిందపరచటానికి ప్రయత్నం చేయటని విచారకరం అన్నారు. న్యాయం, ధర్మంతో, ఎవరు నిజాయితీగా పనిచేస్తారో. వారిని ఎవరు ఏమిచేయలేరన్నారు. కాంగ్రెసు ప్రభుత్వం యీనాడు దేశములో ఆర్థిక సాంఘిక రంగాలలో పెద్ద మార్పు తెస్తుందన్నారు. తరువాత శ్రీకిషన్ రావుగారు పదవర్ష ప్రణాళిక ప్రాముఖ్యమును గురించివివరించారు.

తర్వాత అధ్యక్షులు కృతజ్ఞతతో సమావేశం ముగిసింది.

బెంగాల్‌కు బీహార్ ప్రాంతాల మార్పిడి

నెహ్రూకు లేఖవ్రాస్తూ డా॥ సిన్హా వ్యతిరేకత

పాట్నా, మే 14

బీహార్ ముఖ్యమంత్రి డా॥ శ్రీకృష్ణసిన్హా ప్రధాని నెహ్రూకు ఒక లేఖనువ్రాస్తూ బీహార్‌లోని కృష్ణగంజి, పురువియా డివిజన్లను బెంగాల్‌కు మార్పిడిచేసే సంకల్పాన్ని వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది-

వర్గాభిప్రాయానికి విరుద్ధంగా ఆ ప్రాంతాల మార్పిడి సమస్యపై రాజీనామాచేసి తిరిగి ఎన్నిక కావడానికి పార్లమెంటు, అసెంబ్లీ సభ్యులకు అనుమతి నివ్వాల్సిందిగా కూడ ఆయన ప్రధానిని కోరారు.

ఏనుగుచే నలుగురి హత్య

ఖుర్జి, మే 14

ఇరువురు స్త్రీలతోసహా నలుగురు నిన్న వ్యవసాయ కాండిడేకుల కాలనీలో ఒక ఏనుగుచే చంపబడినారు.

భూటాన్‌కొండలకుదగ్గరగానున్న ఈ ప్రాంతంలో ఏనుగులు బ్రతికివిడవంటలకు, యిండ్లకు చాల నష్టాన్ని కలిగిస్తూ ఉంటాయి. రక్షణ దర్యాగా తుపాకులకు లైసెన్సు లివ్వాల్సిందిగా అధికారుల్ని గోల్వారాజిల్లా కాండిడేకుల సంఘం కోరింది.

సింగపూర్‌ను మలయాలో విలీనం చేయాలి

మలయా భారతీయ కాంగ్రెస్ అభ్యర్థన

కౌలాలంపూర్, మే 14

మలయా ఫెడరేషన్‌లో సోషలిస్టువ్యవస్థను నెలకొల్పాలని మలయా భారతీయ కాంగ్రెసు నేడు అభ్యర్థించినది. కాంగ్రెసు ప్రతినిధుల వార్షిక సమావేశములో అట్టి తీర్మానం ఆమోదింపబడింది.

సింగపూర్ కాలనీని ఫెడరేషన్‌లో విలీనం చేయాలని మరో తీర్మానం అభ్యర్థిస్తున్నది.

కేన్సర్ వ్యాధి

చింతిన్నాతి, మే 14

పొగత్రాగే వారిలో కేన్సర్ (రాదపుండు) వ్యాధివలన మరణాలు పెరగడానికి మోటార్ పొగ, ఆవిరి కారణమవుతుందని డా॥ క్లేరెన్స్ మిల్స్ అన్నారు.

పొగత్రాగే వారిఊపిరితిత్తులలో కేన్సర్ కేసులు చాలా ఎక్కువగా ఉంటాయని ఆయనన్నారు. వారు ఎక్కువగా మోటారు ప్రయాణం చేస్తే ప్రమాదం మరింత ఎక్కువగా తుందని ఆయనన్నారు. ప్రొగత్రాగడంవలన కేన్సర్ వ్యాప్తిఅవుతుందనడంలో సందేహంలేదని ఆయనన్నారు.

నిండిపోయిన నాసిక్ జైళ్ళు

ఖైదీలకు ప్రవేశం నిరాకరించబడిన వైనం

నాసిక్, మే 14

నాలుగు రోజుల శిక్ష విధింపబడిన 169 మంది సంయుక్త మహారాష్ట్ర ప్రదర్శకులు మొదటి శ్రేణి మాజిస్ట్రేటు స్థానికి జైలుగోడల కెలువలనే ఉండి మరునాడు ఉదయం విడుదలయినారు.

నాసిక్ రోడ్ జైలు అధికారులు యిప్పటికే ఖైదీలు ఎక్కువ కావడంవలన వారికి సర్దుబాటు కల్గించలేక సతమత మౌతున్నారు.

చైనాలో మరో 12 మంత్రులు

మావోచే నియామకం

హాంగ్‌కాంగ్, మే 14

కమ్యూనిస్టు చైనా అధ్యక్షుడు మావోసేటుంగ్ జాతీయ పీపుల్సు కాంగ్రెసు స్థాయీ సంఘం ఏర్పాటు చేసిన 12 క్రొత్తసంస్థలకు మంత్రులను నియమించినట్లు పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది.

జాతీయ పీపుల్సు కాంగ్రెసు తృతీయ సమావేశం జూన్ మధ్యలో జరుగుతుందని రేడియో ప్రకటించినది.

విఫల ప్రేమికుడి ఆత్మహత్య

హైద్రాబాదు, మే 14

పాండు అను నామంగల ఆయుధదళ కానిస్టేబుల్ తన ఆయుధంతో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఇతడు జూనైల్ కోర్టులో రక్షక భటుడుగా ఉండేవాడు. ఇతడు ఒక యువతిని ప్రేమించాడు కాని ఆమె తలిదండ్రులు ఆ యువతిని ఇతరునికిచ్చి వివాహంచేయుటవల్ల నిరుత్సాహియై, బ్రతుకుపైరోసి రైఫల్‌తో గుండెలో కాల్చుకున్నాడు. మరణావస్థ సమయంలో తెలిపిన మాటల వల్ల అసలు విషయం తెలుపబడింది.

అల్జీరియాలో అశాంతి

ఫ్రెంచి దళాల కాల్పులకు 284 మంది మరణం

ప్యారిస్, మే 14

గత 24 గంటలలో అల్జీరియా సమరాలలో ఫ్రెంచివారు 284 మంది జాతీయుల్ని చంపివేసినట్లు అల్జీరియా నుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

కాన్‌స్టాంటైన్ క్రమేణా సహజ పరిస్థితులకు వస్తుండగా ఈవార్తలు విచారాన్ని కల్గించినది.

జాతీయవాదులు తిరగబడి ఫ్రెంచి వారిని, వారిమిత్రులైన అరబ్‌లను హతమార్చుచుండగా ఫ్రెంచి అధికారులు కాల్పులు సాగించారు. కాల్పులకు దక్కిపోయినవారిలో స్త్రీలుకూడ చాలమంది ఉన్నారు.

ఇండియాలో అమెరికా హోటళ్లు

న్యూయార్క్, మే 14

ఇండియాలో అమెరికా వారు నిర్వహించే హోటళ్ళను హిల్టన్ హోటల్స్ కార్పొరేషన్ వారు ఏర్పాటు చేస్తున్నారు.

"ప్రపంచంలోని గొప్ప తటస్థ దేశమైన ఇండియాలోని ఢిల్లీ, బొంబాయిలలో హోటళ్ళను నెలకొల్పాలని సంకల్పిస్తున్నాం" అని కార్పొరేషన్ అధ్యక్షుడు కోనర్డు హిల్టన్ అన్నాడు.

ఆ కార్పొరేషన్ ప్రపంచంలోని అనేక ప్రదేశాలలో హోటళ్ళను నిర్వహిస్తున్నది.

ముస్లింలీగ్ విధానం

అబుల్ బారి విమర్శ

లాహోర్, మే 14

పాకిస్తాన్ జాతీయ శాసనసభ సభ్యుడు మౌలానా అబ్దుల్ బారి కేంద్ర ముస్లింలీగ్ శాసనసభాపార్టీ సహా సభ్యత్వంనుండి రాజీనామా యిచ్చారు.

ప్రధాని సుహ్రావర్దీ పాకిస్తాన్ సంక్షేమానికి కృషిచేసినంత కాలం ఆయనను తాను బలపరచగలనన్నారు. ముస్లింలీగ్ పశ్చిమ పాకిస్తాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి విశ్వప్రయత్నాలను చేస్తున్నదని, జాతి నైతికస్థాయిని దిగజార్చినదని ఆయనన్నారు.

"అధిక వేతనాలను తగ్గించుకొండి"

శ్రీ హనుమంతయ్య హితవు

బెంగుళూరు, మే 14

మైసూరు ముఖ్యమంత్రి గ్రామపంచాయితీసంఘ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ నూతన మైసూర్ రాష్ట్రానికి రానున్న ప్రభుత్వోద్యోగులు తమకువచ్చు అధికారాయాన్ని స్వతహాగా తగ్గించుకోవాలని సలహాఇచ్చారు. వేతనాలలో గల తారతమ్యాలను పురస్కరించుకొని శ్రీ హనుమంతయ్యగారు ఇలా అన్నారు. మైసూరు రాష్ట్రములో ఉద్యోగుల వేతనాలు తమ పొరుగు రాష్ట్రాలలో ఉన్నంత అధికంగా లేవని చెబుతూ మైసూరు రాష్ట్రానికి ప్రస్తుతం ఎనిమిదికోట్ల ద్రవ్యం అవసరంఉంది. పన్నుల రూపేణ అంత మొత్తాన్ని సామాన్య ప్రజానీకంపై రుద్దలేము. కావున ఉద్యోగస్తులే ఉదార హృదయాన్ని ప్రకటించి దేశసేవచేయాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

2500 నాడు ప్రపంచ జనాభా

వియన్నా, మే 14

వియన్నాలోని ప్రఖ్యాత జనశాలజిస్టు డా॥ హెర్మన్ నీస్ నిన్న యిక్కడ మాట్లాడుతూ ప్రపంచ జనాభా ప్రస్తుత విధంగానే పెరుగుతుంటే 2500 సంవత్సరం నాటికి సహారాఎడారి, ఉత్తర దక్షిణ ధృవాలప్రాంతాలలో కూడ నేడు లండన్‌లో ఉన్నంతమంది జనాభాఉండగలదని అన్నారు.

లోకసభలో కవితాగానాలు!

న్యూఢిల్లీ, మే 14

పోలీసులు కార్మిక వివాదాల పట్ల చాల తటస్థంగా ఉండి ఎక్కడైనా శాంతి భద్రతలకు భంగం వాటిల్లినప్పుడే జోక్యం కల్పించుకుంటున్నారని యీవేళలోక సభలో హైదరాబాదు ఉపమంత్రి శ్రీ బి.ఎస్. చౌహాన్ పోలీసుల విధానాన్ని సమర్థిస్తుండగా ప్రధాని నెహ్రూ కమ్యూనిస్టుల అడ్డుసవాళ్ళకు జవాబిస్తూ ఒక ఫ్రెంచికవి రచనను పేర్కొన్నారు.

శ్రీ చౌహాన్ ప్రకటనపై ఎ.కె. గోపాలన్ మున్నగు కమ్యూనిస్టు సభ్యులంతా సవాళ్ళుచేయడం ప్రారంభించారు.

అప్పుడు నెహ్రూ "ఈ జంతువు చాల చిత్రాలు మారిది. దక్షిణాఫ్రికా పన్ను గడలతో తననుతాను రక్షించుకుంటుంది" అన్నారు. అందరూ యీ జవాబుకు నొల్లుకున్నారు.

తిరుకొచ్చిన్ బడ్జెట్‌ను లోకసభలో ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి శ్రీ టి. దేశముఖ్ తన ప్రసంగాన్ని తనస్వకపోల కల్పితమైన పద్యంతో ముగించారు. అది: "భారత దేశాన్ని నేను మరింత ప్రేమింది ఉండక పోయినట్లయితే నేను తిరుకొచ్చిన్‌ను ప్రేమించేవాడినేకాదు"

(యు- పి- ఐ-)

ద్వితీయ ప్రణాళిక

పార్లమెంటుముందు నేడే ప్రతిపాదన

న్యూఢిల్లీ, మే 14

ప్లానింగ్ కమీషన్ అధ్యక్షుడు (ప్రధాని నెహ్రూ) ఈ వేళ ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై ప్లానింగ్ కమిషన్ అంతిమ్ నివేదికమీద సంతకముంచారు. ఈ నివేదికపై యితర ప్లానింగ్ కమీషన్ సభ్యులుకూడా సంతకాలు చేశారు.

ప్రధాని నెహ్రూ బసలో యీ సంతకాలు సరిగా నేడు సాయింత్రం 4 గంటలకు ఉంచబడ్డాయి.

రేపు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పార్లమెంటు ముందు ప్రవేశపెట్టబడుతుంది.

శ్రీరంగం కిసాన్ యాత్రా స్పెషల్

గుంటూరు, మే 12

శ్రీరంగం కిసాన్ యాత్రా స్పెషల్ కాశ్మీరు, ఉత్తరదేశ పర్యటనకు ది 15-5-56 ఉదయం గం. 10-45 ని. లకు ఒంగోలు స్టేషన్ నుండి బయలుదేరుతుంది. ఈ యాత్రకు ప్రారంభకులు శ్రీ కందుల ఓబులరెడ్డి, (ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖా మాత్యులు) పీడోక్రులు సందేశము: శ్రీ సుశీ భారతీదేవి రంగా ఇస్తుంది.

నేటిరాత్రి నేటిరాత్రి
4 వ సంయుక్త వారం
రాజశ్రీ పిక్చర్స్ వారి
'జయం మనదే'
(తెలుగు)

డా॥ యన్.టి. రామారావు, అంజలిదేవి, రేలంగి, జానకి.
సాగర్ రాజేశ్వర్ చౌదరి
హైద్రాబాదు. సికింద్రాబాదు వరంగల్.
త్వరలో పిక్చర్ ప్యాలెస్ నిజామాబాదు.
(Cima) రాజశ్రీ రిలీజ్.

12 వ మహత్తర వారము
నరసు స్టూడియోస్ వారి
భలేరాముడు
(తెలుగు)
తారలు:- నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, యస్.వి.ఆర్.
ప్యారడైజ్ రీగల్
సికింద్రాబాద్. హైద్రాబాద్.
6 వ వారం
మార్కండేయ వరంగల్.
Cima రాజశ్రీ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి
హెూమివాడియ వారి
(పంచరంగులలో)
హాతిమ్ తాయి
గేవకలర్‌లో
తా॥ షకీల్, జైరాజ్, కృష్ణకుమారి, త్రిపాఠి.
దర్శకత్వం: హెూమివాడియ.
ఒకే పర్యాయము:
ప్యాలెస్ కమల్ మినర్వా
హైద్రాబాద్. హైద్రాబాద్. సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు:- 6-30; 9-30 గం॥
(Trupix) సినీ కార్పొరేషన్ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి
పుష్ప పిక్చర్స్ సమర్పించు,
'ఇన్‌స్పెక్టర్'
(వయోవృద్ధులకు మాత్రమే.)

తా॥ అశోక్‌కుమార్, గీతాబాలి, ప్రాణ్, కె. యన్. సింగ్, మారుతి.
దిల్‌షాద్ & లిబర్టి
హైద్రాబాద్. హైద్రాబాద్.
(Famous) (శ్యామ్‌సుందర్ పిక్చర్ విడుదల)

Edited printed Published by N. Narotham Redd M.A. at the Golkonda publications Ltd Hyderabad